### దసరా పండుగ వేళ ప్రయాణికులకు ఆర్టీసీ షాక్

- ప్రయాణికులకు ఆర్టీసీ షాక్

సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా, పక్క రాష్ట్రాలకు కూడా ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ప్రత్యేక బస్సులలో సాధారణ బస్సులలో ఉండే ఛార్జీల కంటే ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

### భక్తులకు సంతృప్తికర దర్శనం

తిరుమల,అక్టోబర్9: (నిజం చెపుతాం) లక్షలాది మంది భక్తుల గోవింద నామ స్మరణ మధ్య గరుడ సేవ ఘనంగా జరిగింది. శ్రీవారి గరుడ సేవ విజయవంతం చేయటంతో పాటుగా..టీటీడీ సిబ్బంది సమన్వయంతో భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించినట్లు ఈవో శ్యామలరావు వెల్లడించారు.వచ్చే బ్రహ్మోత్సవాలకు మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేసారు.

సూర్యాపేట | గురువారం | 10-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 250 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## హర్యానాలో బీజేపీ గెలుపు...

హర్యానా,అక్టోబర్9,(నిజం చెపుతాం) హర్యానాలో బీజేపీ గెలుపు నేపథ్యంలో ఇండియా కూటమిలో మాటల యుద్ధం సాగుతోంది. హర్యానాలో కాంగ్రెస్ ఓటమిపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ విమర్శలు చేయగా, కాంగ్రెస్ నేత నానాపటోలే కౌంటర్ ఇచ్చారు.హర్యానాలో ఇండియా కూటమి విజయం సాధించలేకపోయిందన్నారు. ఒంటరిపోరులో తాము గెలుస్తామని కాంగ్రెస్ భావించిందని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ లేక సమాజ్‌వాది పార్టీతో పొత్తు పెట్టుకొని ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో బీజేపీ పోరాడిన తీరు బాగుందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుస్తుందని భావించారని, కానీ అలా జరగలేదన్నారు.చాలా సులభమైన పోటీలో బీజేపీ గెలిచిందని వ్యాఖ్యానించారు. తగిన వ్యవస్థ ఉండటం వల్ల బీజేపీ గెలిచిందన్నారు. కానీ మహారాష్ట్రలో మాత్రం అలా జరగబోదన్నారు. కూటమిలో సీట్ల పంపకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రాంతీయ పార్టీల మద్దతు లేకుండా ఏమీ జరగదని కాంగ్రెస్ పార్టీకి చురక అంటించారు. ప్రాంతీయ పార్టీల మద్దతు లేకుంటే మోదీ మూడోసారి ప్రధాని కూడా కాకపోయి ఉండేవారన్నారు.సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రెసిడెంట్ నానాపటోలే తీవ్రంగా స్పందించారు. సంజయ్ రౌత్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక కూటమిలో ఉన్నప్పుడు అందులోని పార్టీల నేతలు ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సరికాదన్నారు. మహారాష్ట్ర, హర్యానాలోని పరిస్థితులు భిన్నంగా ఉంటాయన్నారు. మహారాష్ట్రలో మరింత మెరుగ్గా పని చేస్తామని, రౌత్ ప్రకటనకు ఆధారం ఏమిటో తెలియదన్నారు. కానీ భాగస్వామ్య పార్టీలపై నిందలు సరికాదన్నారు.



## ఆ కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారు

- డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందించిన రేవంత్
- కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ముఖ్యమంత్రి
- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్9(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి కొరివి దెయ్యంగా అభివర్ణించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను ఆ కొరివి దెయ్యం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవితల ఉద్యోగాలు ఊడితేనే మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయని తాను ఆనాడే చెప్పానని రేవంత్ అన్నారు. చెప్పినట్టుగానే తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ పత్రాలు ఇచ్చామని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన 65 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేశామని అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న 34 వేల ఉద్యోగుల బదిలీలు చేశామని చెప్పారు. ఉద్యోగాలు పొందిన మీ అందరి ఆనందం చూసి కొందరు కళ్లలో నిప్పులు పోసుకుంటారని అన్నారు. కేసీఆర్ కూతురు కవిత లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే... ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. కేసీఆర్ బంధువు బోయినపల్లి వినోద్ ఓడిపోతే... ఆయనను ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చేసుకున్నారని చెప్పారు. మరి, తెలంగాణ కోసం త్యాగం చేసిన నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని మండిపడ్డారు. మీ ఇంట్లో సంతోషం ఉండాలి కానీ... పేద ప్రజల ఇళ్లలో సంతోషం వద్దా? అని కేసీఆర్ ను ఉద్దేశించి ప్రశ్నించారు.తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా... పేదలు, నిరుద్యోగుల కోసం పని చేస్తున్నానని రేవంత్ చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తే బాగుంటుందని... కానీ, ఆయన అది చేయడం లేదని దుయ్యబట్టారు. బిల్లా, రంగాలను (కేటీఆర్, హరీశ్) ఊరి మీదకు వదిలి తమ కాళ్లలో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు నామోషీగా ఫీల్ అవుతున్నారని... ఆ పరిస్థితి మారాలని అన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఈనెల 11న యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు.



## మరోసారి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ

ఢీల్లీ,అక్టోబర్9,(నిజం చెపుతాం) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రెండు రోజులు లావోస్‌లో మోదీ పర్యటించనున్నారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో ఆయన లావోస్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా మోదీ 21వ ఆసియాన్ – ఇండియన్ సమ్మిట్, 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గొననున్నారు. ప్రస్తుతం ఆసియాన్ – ఇండియాకు లావోస్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సమావేశాల్లో వివిధ దేశాలతో భారత్ భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా మోదీ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లో కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. భారతదేశంలో యాక్ట్ ఈస్ట్ పాలసీ వచ్చి దశాబ్దకాలం అవుతోంది. ఈ పాలసీ ఇండో – పసిఫిక్ అభివృద్ధికి కీలక స్తంభం వంటిది అని విదేశాంగ శాఖ పేర్కొంది. కాగా, ప్రధాని మోదీ ...రష్యా – ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఇరు దేశాలను సందర్శించి .. యుద్ధం ముగింపు విషయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం మోదీ ఇటలీ, అమెరికా దేశాల్లో పర్యటించారు. మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో విస్తృత స్థాయిలో ఆయన చర్చలు జరిపారు.



## రతన్ టాటా... ఆరోగ్యం విషమం

ఢీల్లీ,అక్టోబర్9,(నిజం చెపుతాం) ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ మాజీ చైర్మన్ రతన్ టాటా ఆరోగ్యం విషమంగా ఉంది. క్రిటికల్ కండిషన్ లో ఉన్న టాటా... ముంబైలోని ఓ ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు వెల్లడించారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. 86 ఏళ్ల రతన్ టాటా ఆరోగ్యం గురించి ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, గత సోమవారం రతన్ టాటా స్వయంగా స్పందిస్తూ... తన వయసుకు సంబంధించిన కారణాల వల్ల రొటీన్ మెడికల్ చెకప్స్ చేయించుకుంటున్నానని తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండు రోజుల వ్యవధిలోనే ఆయన పరిస్థితి విషమంగా ఉందని వార్తలు వస్తుండటం గమనార్హం.



## ఎన్ని కుట్రలు చేసినా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశాం

- డీప్యూటీ సీఎం భట్టివిక్రమార్క


హైదరాబాద్,అక్టోబర్9,(నిజం చెపుతాం) ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటం జరిగిందని గుర్తు చేశారు. అయినప్పటికీ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉద్యోగాల భర్తీకి ఎలాంటి చర్యలుతీసుకోలేదనిఆరోపించారు.పేదలక ు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసిందన్నారు. డీఎస్సీపై ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా ఆగలేదన్నారు.



## ఒమర్ అబ్దుల్లాకు కేటీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,అక్టోబర్9,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అద్భుత విజయం సొంతం చేసుకున్న ఒమర్ అబ్దుల్లాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా శు భాకాంక్షలు తెలియజేశారు. భారీ విజయంతో మళ్లీ జమ్మూకశ్మీర్‌లో పునరాగమనం చేయడం అద్భుతమని కొనియాడారు. భారత్‌లోని అత్యంత అందమైన రాష్ట్రానికి పరిపాలన అందించనున్న మీకు మరోసారి శుభాకాంక్షలు అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, జమ్మూకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడుతారని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పదేళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు ఇండియా కూటమికి 90 స్థానాలకు గానూ 49 స్థానాల్లో గెలిపించి అధికారాన్ని కట్టబెట్టారు. మొదటిసారి ఒంటరిగా అధికారంలోకి రావాలని భావించిన బీజేపీ 29 సీట్లకే పరిమితమైంది. అలాగే ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ సత్తా చాటింది. ఆ పార్టీ ఏకంగా 42 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్‌కు మాత్రం చేదు ఫలితాలే వచ్చాయి. నేషనల్ కాన్ఫరెన్స్‌తో కలిసి కేవలం 6 స్థానాల్లో మాత్రమే ఆ పార్టీ విజయం సాధించింది.

## అక్టోబర్ 14 నుంచి గ్రూప్-1 మెయిన్స్ హాల్ టికెట్లు




హైదరాబాద్,అక్టోబర్9,(నిజం చెపుతాం) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు కీలక అప్ డేట్ ఇచ్చింది. అక్టోబర్ 14 నుంచి గ్రూప్-1 మెయిన్స్ హాల్ టికెట్లు విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో వెల్లడించింది.టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనుంది.హాల్ టికెట్ డౌన్‌లోడ్ సమయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ లేదా కమిషన్ అధికారులను సంప్రదించవచ్చని పేర్కొంది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షల నిర్వహించనున్నారు. పరీక్ష హాల్‌లోకి మధ్యాహ్నం 12.30 గంటల నుంచే అభ్యర్థులను అనుమతించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు గేట్లు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు.అభ్యర్థులకు సాయం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జూన్ 9న నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు 3.02 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫలితాలను విడుదల చేశారు.కాగా, గ్రూప్ 1 మెయిన్స్‌లో మొత్తం ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతి పేపర్ 3 గంటల వ్యవధిలో 150మార్కులకు నిర్వహిస్తారు.



## బీసీ కుల గణనకు సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్

## ఆ తర్వాతే ఎన్నికలు..

హైదరాబాద్,అక్టోబర్9,(నిజం చెపుతాం) బీసీ కుల గణనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలు, బీసీ కులగణన పూర్తి చేయడానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.స్సీ వర్గీకరణ అమలు చేయడంలో ఎలాంటి చిక్కులు తలెత్తకుండా ఏక సభ్య న్యాయ ఎకమిషన్ ద్వారా వచ్చే 60 రోజుల్లోగా సమగ్ర అధ్యయనం పూర్తి చేయించాలని చెప్పారు.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ కులగణన అంశాలపై మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు తక్షణం హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య న్యాయ కమిషన్‌ను నియమించాలని, అంతేకాకుండా 24 గంటల్లోగా కమిషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నిర్దేశించిన రెండు నెలల గడువులోగా కమిషన్ తన రిపోర్టు సమర్పించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు.2011 తర్వాత జన గణన జరగని కారణంగా 2011 జనాభా లెక్కల ప్రాతిపదికగా అధ్యయనం జరగాలి. క్షేత్రస్థాయి విజ్ఞాపనలు, ఫిర్యాదుల కోసం కమిషన్ జిల్లాల్లో పర్యటించాలి. ఏకసభ్య న్యాయ కమిషన్ నివేదిక సమర్పించిన తర్వాత కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బీసీ కమిషన్‌కు తక్షణం అవసరమైన యంత్రాంగం సమకూర్చాలి. 60 రోజుల్లోగా సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేసి డిసెంబరు 9 లోపు నివేదిక సమర్పించాలి. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో పెరిగిన డెంగ్యూ కేసులు..



హైదరాబాద్,అక్టోబర్9,(నిజం చెపుతాం) హైదరాబాద్ తో పాటు తెలంగాణలో వర్షాకాలం సీజన్, సీజన్ ముగిసిన తర్వాత దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలు వస్తాయి. తాజాగా హైదరాబాద్ లో డెంగ్యూ కేసులు పెరుగుతోన్నాయి. ఈ సీజన్ లో హైదరాబాద్ లో ఇప్పటి వరకు అధికారికంగా 2,31 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. అనధికారంగా కూడా కొన్ని కేసులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక రాష్ట్రంలో 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు 9,254 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.డెంగ్యూతో పాటు మలేరియా, చికెన్ గున్యా కేసులు కూడా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో ఈ జ్వరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 379 చికున్‌గున్యా కేసులు నమోదు అయినట్లు రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ పేర్కొంది

## తెలంగాణ ప్రభుత్వం రైతులు మాదిరిగానే చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలను మాఫీ చేయాలి




సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 9,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మాదిరిగానే చేనేతల వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలని గట్టుప్పల మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత చిలుకూరి అంజయ్య కోరారు.ముఖ్యమంత్రి చేనేత రుణాల మాఫీకి హామి ఇచ్చినప్పటికి 2024 మార్చి 31వరకు గల రుణబకాయిలు మాత్రమే మాఫీకి బ్యాంకుల నుండి సమాచారం తీసుకున్నట్లు తెలిసిందని మంజూరైన రుణాలు మగ్గానికి లక్ష వరకు మాఫీ చేయాలని కోరారు.ఇప్పటికే ప్రతి నెల రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించిన వారికి రుణమాఫీ వలన ఏ ప్రయోజనం ఉండదని వాపోయారు. రైతుల రుణాలు సంవత్సరానికి ఒక సారి రెన్యూవల్ చేసుకుంటారని చేనేతలు మాత్రము ప్రతినెల సక్రమంగా వాయిదాలను చెల్లిస్తారని పేర్కోన్నారు. అందువలన రాష్ట్రప్రభుత్వం పునరాలోచించి సత్వరమే చేనేతలను పరిపుష్ఠం చేయుటకు లోన్ సాంక్షన్ మొత్తంలో 1 లక్ష వరకు మాఫీ గావించి చేనేతలకు బ్యాంకు రుణాలనుండి దసరా పండుగ లోపు విముక్తి కల్పించాలని,బ్యాంకుకు చెల్లించిన వాయిదాల సోమ్మును రియెంబర్స్ చేయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,నిచేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ని మరియు రాష్ట్ర చేనేత,జౌళి శాఖ డైరెక్టర్ శైలజారామయ్యార్,ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు,తదితరులు, పాల్గోన్నారు.

## పగిడిమర్రి అనంతా చారి పార్థివ దేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డు-శాంతినగర్ కాలనీకి చెందిన పగిడిమర్రి అనంతా చారి వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. ఈ విషాదకర విషయాన్ని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, సోదరులు సాంబశివ రావు వారు అనంతా చారి నివాసానికి చేరుకున్నారు. అనంతా చారి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని దాటుకుని ముందుకు సాగేందుకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునా చారి, పందిరి వేణు, సైదాచారి తదితరులు కూడా సాంబశివ రావు వెంట ఉన్నారు.హమీద్ షేక్

## ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యం-బి ఎల్ అర్



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్)

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డీఎస్సీ 2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు ఈరోజు లాల్ బహుదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు... నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగమునకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. .. మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారులు బాలు, బాలాజీ నాయక్, వెంకన్న, ఆర్ రవి , కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## వేములపల్లి (మం) సాగర్ ఎడమ కాలువలో యువతి గల్లంతు ఘటనలో ట్విస్ట్....




వేములపల్లి అక్టోబర్ 9 (నిజం న్యూస్)

గల్లంతైన అనూష ది హత్యగా తేల్చిన పోలీసులు...

రావులపెంట వద్ద సాగర్ ఎడమ కాల్వలో భార్య అనూషను కాలువలోకి నెట్టిన భర్త సైదులు... ప్రమాదవశాత్తు బైక్ తో సహా కాల్వలో పడ్డట్టు సీన్ క్రియేట్ చేసిన నిందితుడు...తాను ప్రమాదం నుంచి బయటపడ్డానని,తన భార్య కాల్వలో కొట్టుకుపోయిందనీ ఖాకీలకు కహాని వినిపించిన కేటుగాడు....పోలీసుల విచారణలో బయటపడ్డ దారుణం...విచారణలో పొంతన లేని సమాధానం చెప్పి అడ్డంగా బుక్కైన నిందితుడు...దంపతుల మధ్య విభేదాలు,వివాదాల కారణంగా హత్య జరిగినట్లు వెల్లడించిన పోలీసులు...నిందితుడు సైధులును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు...

నిందితుడు నుంచి ఒక బైకు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం..మీడియా సమావేశాల్లో వివరాలు వెల్లడిస్తున్న మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు..

## ములా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అవతారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: ములా నక్షత్రం ఈరోజు బుధవారం సందర్భంగా, అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ప్రత్యేక సందర్భంలో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు వారి సతీమణి బత్తుల మాధవి దంపతులు సతీసమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని ప్రార్థించారు.దీంతో పాటు, నియోజకవర్గంలో విద్యాభ్యాసం చేపట్టిన విద్యార్థులకు మరియు బాలలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యారంగంలో ముందుకు సాగేందుకు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని, వారు మంచి చదువు తీసుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు మరింత సేవ చేయాలన్న సంకల్పంతో, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## శాంతినగర్ లో పగిడిమర్రి అనంత చారి హస్తమయం - కాంగ్రెస్ నేతల నివాళులు



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణం 26వ వార్డు శాంతినగర్‌లో పగిడిమర్రి అనంత చారి గారు పరమపదించడంతో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్ మరియు బిఎల్ఆర్ పాల్గొని వారి పార్థివ దేహాన్ని సందర్శించారు. అనంతరం పూలమాలలు సమర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఐలాపురంలో సిపిఎం సీనియర్ నేత కామ్రేడ్ ధీప్లా నాయక్ సంతాప సభ..కమ్యూనిస్టు త్యాగాలపై జూలకంటి రంగారెడ్డి నివాళులు



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామంలో ఈరోజు సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బనావత్ ధీప్లా నాయక్ గారి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని ఆయన సేవలను స్మరించారు.

ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, "కమ్యూనిస్టులకు దక్కే గొప్ప గౌరవం వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించడమే. దీప్లా నాయక్ వంటి అమరవీరులు ఈ సమాజంలో పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ఐలాపురం గ్రామంలో భూమి కోసం చేసిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుని ఆశయాలను నేటితరం కొనసాగించాలి" అని పేర్కొన్నారు.కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితో పేద, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన నాయకులను స్మరించడం ఈ పార్టీ ఆచారంగా కొనసాగుతుందని, వారికి నివాళులర్పించడం ద్వారా వారి త్యాగాలను కొత్త తరాలకు పరిచయం చేస్తామని జూలకంటి రంగారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి, బధ్యానాయక్, హనుమా నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుదగాని ఫౌండేషన్ సహకారంతో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్



మోటకొండూరు: అక్టోబరు 09(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ కందుల నర్సింగ రావు గారి తండ్రి కందుల మార్కయ్య మరణించడం జరిగింది. ఆయన మృతిపట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ సహకారంతో ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ఆయన కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పరి మొగులయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడా మహేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చామకూర రంజిత్ రెడ్డి, ఓర్సుకుమార్,దాసరి వెంకటేష్,అయిల్లి అంజయ్య,బచ్చు మణికంఠ, అయిలి అనిల్,శివరాత్రి రవి,ఉరడి భాస్కర్, చామకూర సందీప్ రెడ్డి,అయిలి సాయికుమార్,ఉరడి ప్రవీణ్,ముద్దపాక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



మునుగోడు సెప్టెంబర్ 09 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన కోక బిక్షం మంగళవారం తెల్లవారుజామున తెల్లవారుజామున హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. మృతురాలు కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో 10000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ గ్రామ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు, మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, బేరి కిష్టయ్య, కోక దేవయ్య, మిల్క్ సెంటర్ చైర్మన్ జనిగల ముత్యాలు, కదిరి లింగయ్య, వంగూరి అశోక్, ఊడుగుండ్ల శంకర్, వంగూరి కుమార్, వంగూరి శంకరయ్య, కళాకారులు వనం లింగయ్య, శివరాత్రి రాములు, ఊడుగుండ్ల కృష్ణయ్య, బుడిగపాక కాశయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు...

## ఇందూర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు



వలిగొండ అక్టోబర్ 9 (నిజం చెపుతాం)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల కోసం నిరంతరం ప్రజల్లో ఉండే గొప్ప హృదయ ప్రదాత స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెరిడేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జిల్లా గౌర్రె కాపర్ల సంగం డైరెక్టర్ దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్, భగత్ సూర్యం, సతీష్, ఎస్ఎస్ఎఫ్ ఫౌండర్ చాగంటి రాజేష్, నాగరాజుగౌడ్, స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెరిడేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్ జువ్వగాని సతీష్ గౌడ్, జువ్వగాని శ్రీహరి గౌడ్, కోమల్ల కుమార్, ధోని, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి కమలమ్మ కు ప్రముఖుల నివాళి



రాజాపేట,అక్టోబర్9(నిజంచెపుతాం)

కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ దశదినకర్మ బుధవారం నిర్వహించగా.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి మధుసూదన్ రెడ్డి,మీసమల్లేశం,కాకల్లా రామచంద్రం,చెట్కూరి ఆంజనేయులు,గుల్లన తిరుమలేష్, చేల్మెడి వెంకటేష్,సుంకే నర్సింలు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరా శ్రీరాములు,గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడవాళ ఉసురు అసలే మంచిది కాదు : మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.



తుర్కపల్లి, అక్టోబర్ 09(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండల కేంద్రం లో వెంకటాపూర్ గ్రామ తజా మాజి సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు ధర్మాకంత మరియు వాహనాల వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధిగా ఆలేరు మాజి శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చెసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ లో ఎక్కడ వెళ్లిన ఆడపడుచులు సంతోషం గ లేరు అని బతుకమ్మ పండగ కి కెసిఆర్ ఉన్నపుడు బతుకమ్మ చిరలు పెద్దన్న ల మాకు పంపించే వాడు, కానీ ఇప్పుడు చిరలు కాదు కాదా మేము ఆడుకోవటని స్థలం దగ్గర కనీసం లైట్ వేయటం లేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఇలా ఆడవాళ ఉసురు తాగుతుందని, ఆడవాళ ఉసురు అసలే మంచిది కాదు అని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రము లో ఆడవారికి రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో తెరాస మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శాంగార్ల పరమేష్ యాదవ్, పి ఏ సి ఎస్ చేర్మన్ నర్సింహారెడ్డి, మాజి ఎంపీపీ బబ్బురి రవీందర్ నాథ్ గౌడ్,తాజా మాజి సర్పంచ్ లు నాంసాని సత్యరాయణ, మల్లప్ప, సురేష్,తాజా మాజి ఎంపీటీసీ కరుణాకర్, నాయకులు బద్దు నాయక్,రహేమాత్,అమరేందర్ రెడ్డి,రాములు, బుచ్చు నాయక్,భాస్కర్ నాయక్, ఐలేష్ యాదవ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ ల కోసం విద్యార్థుల ఎదురుచూపులు



ఆలేరు అక్టోబర్ 9 (నిజం చెపుతాం)

విద్యాసంస్థలలో చదవడానికి స్కాలర్‌షిప్ విడుదల చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి బుదవారం అన్నారు.స్కాలర్‌షిప్ ద్వారా విద్యార్థులతో పాటు విద్యాసంస్థలు అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేదరికం తో ఉన్న విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రభుత్వ కళాశాల లో చేరుతున్నారు. స్కాలర్‌షిప్ రాకపోవడంతో ప్రభుత్వ కళాశాలలు నడపలేక సమ్మెలో కూర్చునే అవకాశం నెలకొందని,గత కొన్ని సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్ ల కోసం ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం విద్యాసంస్థలపై నిర్లక్ష్యం చేయడం ద్వారా విద్యార్థుల చదువు సమస్యలను సృష్టిస్తుంది. పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ,రేషన్ కార్డు లేక విద్యార్థులు ఎలాంటి దరఖాస్తు లు చేసుకోలేకపోతున్నారు.రేషన్ కార్డు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.గతంలో దరఖాస్తు చేసుకున్న వారి రేషన్ కార్డు లు ఆమోదించాలని ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డు లు జారీ చేయాలని కోరారు.

# చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం గారి స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం..

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 10(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ఉద్యోగుల భవనంలో ఐద్వా జిల్లా 3వ మహాసభలు నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు జిల్లా అధ్యక్షురాలు కవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు రాష్ట్ర ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి హాజరై మాసవిల ప్రారంభంగా సూచికంగా జండా ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయి అదేవిధంగా హింసకు గురవుతున్నారు, అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అవి ఏమీ నెరవేరలేదు అన్ని సంస్థ లను ప్రైవేటీకరణ చేయడం అనేది జరిగింది,బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను హరించేస్తున్నది అదేవిధంగా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుంది, మనుధర్మ శాస్త్రంలో మహిళలను ఇంటికే పరిమితం చేయాలని,అంటివేతకు గురిచేయాలని,మహిళల దుస్తుల కారణంగా అత్యాచారానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్తుంది, భక్తిమయంలో ఉంచి వారిని రాజకీయంగా ఎదగకుండా వల్ల కుర్చీలను కాపాడుకుంటున్నారు, మహిళలు వార్తలు విని రాజకీయ పరిస్థితులను గురించి అవగాహన పెంచుకోవాలని మాట్లాడారు...కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనందు కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ప్రజాపాలన పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ఇచ్చింది,ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నది అదేవిధంగా మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇవ్వకుండా కాలయాపన చేసి ఉచితంగా గ్యాస్ కి సబ్సిడీ ఇస్తున్నానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి అని అన్నారు మల్లు స్వరాజ్యం చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని మహిళలు పోరాటాలకు కదలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల,సహాయ కార్యదర్శి మల్లెపల్లి లలిత, కోశాధికారి కల్లూరి నాగమణి,బత్తుల జయమ్మ కేసు రెడ్డి జయమ్మ, రేష్మ,మాయరాణి, ఆవుల కలమ్మ,గోపమ్మ,వసంత తదితరులు పాల్గొన్నారు.

## గునిగంటి నర్సింహా మృతి బాధాకరం



మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం

మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం

చింతపల్లి అక్టోబర్ 09(నిజం చెపుతాం.)

మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన గునిగంటి నర్సింహా అనారోగ్యం కారణాలవల్ల మంగళవారం నాడు మరణించడంతో బుధవారం కుర్మేడ్ మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. మరియువారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌని జంగయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య,గీతకార్మిక అధ్యక్షులు గౌని రవి,మరియు గ్రామస్తులు యాచారం యాదయ్య,అల్వాల జంగయ్య,చికొండ జంగయ్య,ఏకరి వెంకటయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన ఫేమస్ మొబైల్ షాపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 10(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన నూతన ఫెమస్ మొబైల్ షాపును స్థానిక భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై షాపును ప్రారంభించి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...యువత వాణిజ్య,వ్యాపార రంగంలో ముందుకు రావాలి అని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షఫీ అవైస్ చిస్తీ యాదగిరి,వినోద్, మరాఠి బక్కర్ అలీ ఇఫతేఖర్ నర్సింహా చారి,ఆకాష్, సాయ్యద్ సాడ్ బాను ప్రకాష్,ఆరిఫ్,ఎండీ.ఇర్ఫాన్,లక్ష్మణ్, భారత్,పటేల్ సతీష్,నాకోటి తదితరులు పాల్గున్నారు.

## బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ పార్టీ లక్ష్యం



వలిగొండ అక్టోబర్ 9 (నిజం చెపుతాం)

బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమక్షంలో బిఎస్పి వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొడ్డు కిరణ్ రాష్ట్ర కార్యదర్శి, నాయిని ప్రణయ్ రాష్ట్ర కోశాధికారి విచ్చేసి ముందుగా బహుజన్ నాయక్ మాన్య శ్రీ కాన్షిరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బహుజనుల బతుకులు మార్చడం కొరకు ఉన్నటువంటి ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. దేశవ్యాప్తంగా మాన్య శ్రీ కాన్షీరామ్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రలు చేసి బహుజనులలో చైతన్యం నింపి, మనువాద పార్టీలలో వణుకు పుట్టించి ఏనాడు అసెంబ్లీ, పార్లమెంట్ లో అడుగుపెట్టనటువంటి కులాలను ఐక్యం చేసి, అట్టి కులాలను ఎమ్మెల్యేలు ఎంపీలు చేసి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో కుమారి మాయావతిని మూడుసార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత అని, అక్కడ ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించి, జాతీయ అతి పెద్ద మూడవ పార్టీగా నిలబెట్టడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వీరస్వామి, జిల్లా కోశాధికారి సల్ల బిక్షపతి, జిల్లా కార్యదర్శి కోరబోయిన పాండు, బోనగిరి అసెంబ్లీ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, అసెంబ్లీ నాయకులు నర్సిరెడ్డి, భువనగిరి బివిఎఫ్ కన్వీనర్ సిలివేరు మహేందర్, బీఎస్పీ నాయకులు ప్రవీణ్, సురేష్, శివ, వసంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



చౌటుప్పల్,అక్టోబర్ 9( నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద హైవే పై పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న తిప్పర్తి పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పుట్ట యాదగిరి గుండెపోటుతో బుధవారం మృతి చెందారు.చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 7:30 గంట సమయంలో పుట్ట యాదగిరి ఏఆర్ విధుల నుండి సివిల్ లోకి మారిన తర్వాత టేకుమట్ల బ్రిడ్జి నుండి పంతంగి టోల్ గేటు వరకు హైవే పర్యవేక్షణ విధులు నిర్వహిస్తుండగా, విధులు నిర్వహించే సమయంలో కుప్పకూలిపోయి,గుండెపోటుతో చౌటుప్పల్ ప్రాంతీయ ఆసుపత్రిలో మరణించినట్లు తెలిపారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్9, (నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం తెలంగాణ ఉద్యమకారుడు గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ ఇటీవల మరణించారు.ఆమె యొక్క దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు,పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రభుత్వ విప్ బీర్ల ప్రత్యేక పూజలు



రాజాపేట,అక్టోబర్9(నిజంచెపుతాం)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రఘునాథపురం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బుధవారం ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నమిలా మహేందర్ గౌడ్, బింగి రమేష్, బల్ల యాదేశ్ పద్మశాలి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన జనసేన మండల పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి-రజిత దంపతులు



చౌటుప్పల్,అక్టోబర్ 9(నిజం చెపుతాం):

శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లింగోజీగూడెం గ్రామం లో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారికి జనసేన మండల పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి-రజిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ముక్కుపుడకను కానుకగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి,వళ్ళందాసు సతీష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 10(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక రావి భద్రారెడ్డి గార్డెన్స్ లో భువనగిరి పట్టణ మరియు మండలానికి చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సోమగాని హిమాన్ష్ కు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 9:(నిజం న్యూస్).

అవంతిపురంలోని ప్రసిద్ధ సరస్వతి దేవాలయంలో మూల నక్షత్రం సందర్భంగా జరిగిన అక్షరాభ్యాస వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 200 పైగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆయన దంపతులు ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు ఆశీర్వచనాలు అందించారు. ప్రత్యేకంగా 42వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి సోమగాని శ్రీనివాస్, భవ్య దంపతుల కుమారుడు హిమాన్ష్ కు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ వేడుకలో డాక్టర్ శరత్ బాబు, బొప్పన రామ కోటేశ్వరరావు ఈఓ, కాటూరి రామచంద్ర ప్రసాద్, జయశంకర్ రామ్మూర్తి, శ్రీనివాస్ గోవిందు, రాజు వెంకయ్య, నాగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “సరస్వతి అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను, హిమాన్ష్ ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. ఇలాంటి పూజలు ప్రతి చిన్నారికి ప్రారంభమే కాకుండా స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మా ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు,” అని తెలిపారు.ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతుల పూజలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా



జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 10(నిజం చెపుతాం)

మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం జగ్జీవన్ రామ్ గారి విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ గారి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో మూడు దశాబ్ధాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నాం.మొన్న ఆగష్టు 1వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించింది. అయితే ఈ తీర్పు వచ్చిన అర్థ గంటలోనే అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం,దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది, ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు.

## జిల్లా ఫోర్త్ ర్యాంక్ సాధించిన ఎర్రగుంట బాలకృష్ణ



తుర్కపల్లి, అక్టోబర్ 09(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట బాలకృష్ణ బయోలాజికల్ సైన్స్లో యాదాద్రి భువనగిరి జిల్లా 4వ ర్యాంక్ సాధించారు. బుధవారం సీఎం చేతుల మీదగా నియామాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నా విజయానికి కారణమైన నా తల్లిదండ్రులకు, గురువులకు, వెన్ను తట్టి ప్రోత్సహించిన స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.

## ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్న కుర్ర శ్రీను - అడవిదేవులపల్లి మండలంలో అభినందనలు



మిర్యాలగూడ అక్టోబర్ 9 (నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండలం, బంగారికుంట తండా గ్రామపంచాయతీకి చెందిన కుర్ర శ్రీను ఉపాధ్యాయ నియామక పత్రం అందుకోవడం పేద కుటుంబానికి గొప్ప గౌరవం. రామకోటి-రుక్క దంపతుల కుమారుడు శ్రీను గతంలో నాలుగు సార్లు డిఎస్‌సి (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) పరీక్షలు వ్రాసి ఫలితం పొందలేకపోయినా, ఈసారి పట్టుదలతో చదివి ఎస్‌టి (వనజాతి) కేటగిరీలో ఎస్‌జిటి (సెకండరీ గ్రేడ్ టీచర్) విభాగంలో జిల్లాలో 15వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయ నియామకాన్ని పొందారు. ఈరోజు హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పత్రాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాల స్టాల్లలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి చేతుల మీదుగా కుర్ర శ్రీను తన నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్, మొల్కచర్ల మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కుర్ర చందు, అజ్మీర శ్రీను తదితరులు పాల్గొని కుర్ర శ్రీనును అభినందించారు.

# సీతారామ నగర్ లో భారీ అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ అక్టోబర్ 9 నిజం చెపుతాం

హుజూర్నగర్ పట్టణంలో సీతారామ నగర్ రామాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారి ప్రాంగణంలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు నిర్వహించిన.. కుంకుమ పూజ కార్యక్రమం చండీ యాగం లో పాల్గొని మంత్రివర్యులునల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తండ్రిగారైన నలమాధ పురుషోత్తం రెడ్డి పేరు మీద నిర్వహించిన అన్న సంతర్పణ కు హాజరైనభక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది అమ్మవారి కుంకుమ పూజ మరియు చండీయాగంలో అత్యధిక మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.. 3,500 మంది భక్తులు అన్న ప్రసాదంఈరోజు హుజూర్నగర్ పట్టణంలో సీతారామ నగర్ రామాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారి ప్రాంగణంలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు నిర్వహించిన.. కుంకుమ పూజ కార్యక్రమం చండీ యాగం లో పాల్గొని.. రాష్ట్ర మంత్రివర్యులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తండ్రిగారైన నలమాధ పురుషోత్తం రెడ్డి పేరు మీద నిర్వహించిన అన్న సంతర్పణ కు హాజరైన భక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది... అమ్మవారి కుంకుమ పూజ మరియు చండీయాగంలో అత్యధిక మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.. 3,500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ,సీతారామ నగర్

## పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా మాతంగి ప్రభాకరాపు



హుజూర్ నగర్ అక్టోబర్ 9 నిజం చెపుతాం

హైద్రాబాద్ లో జరిగిన ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ - తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో పీఅర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు గా రెండవ సారి మాతంగి ప్రభాకరరావు ఎన్నికయ్యారు. మాతంగి ప్రభాకరరావు హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా మాతంగి ప్రభాకరరావు మాట్లాడుతూ.. పీఅర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు రెండవసారి ఎన్నిక కావడానికి సహకరించిన పీ అర్ టీ యూ ఉపాద్యాయ సంఘం మండల, జిల్లా, రాష్ట్ర, సీనియర్, మాజీ నాయకులకు కృతజ్ఞతలు తెలినారు. సంఘం బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యలు పరిస్కారానికి తన సహకారం అందిస్తానని తెలిపారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం



హుజూర్ నగర్ అక్టోబర్ 9 నిజం చెపుతాం

హుజుర్ నగర్ పట్టణం స్థానిక ఇందిరా భవన్ లో ఐ ఎన్ టి యు సిఅనుబంధ పెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ సూచన మేరకు యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్ అధ్వర్యంలో నిర్వహించండం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నిర్ మల్లిఖార్జున్ పాల్గొని మాట్లాడుతూ పెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ సభ్యుల సమస్యలు మంత్రివర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ఫణిగిరి గుట్ట దగ్గర అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు ఈకార్యక్రమంలో .ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య. జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము . ఐ ఎన్ టి యు సి మండల మేళ్ళచెరువు ముక్కంటి. యూనియన్ ఉపాధ్యక్షులు గౌని లింగరాజు. ప్రధాన కార్యదర్శి బాణోత్ వేంకటేశ్వర్లుకోశాధికారి షేక్ ఉస్మాన్. లక్క వెంకన్నమద్దం నాగమ్మ. కె. రమణ తదితరులు పాల్గొన్నారు

# కోదాడ గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



కోదాడ, అక్టోబర్ 09(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్, గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని అధ్యక్షులు విశ్వనాధులపాండురంగారావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు . కనకదుర్గమ్మ అమ్మవారు దయవల్ల పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, అష్ట ,ఐశ్వర్య, ఆరోగ్యాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ఏడుకుంటున్నానని అన్నారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సహకరించిన యాజమాన్యానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్ల సాయి ,శ్రీనివాస్ ,ఎర్ర వెంకట సాయి, ఈగ నాగార్జున ,దర్శి రవి, తాటిపల్లి భాస్కరరావు ,పి వెంకటేశ్వర్లు ,దొంగల సతీష్ ,యామల గోపి, భూమా సాయి ,రాజశేఖర్ పాల్గొన్నారు.

# అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పది తూముల సురేష్ రావు ఎస్ ఐ పెరిక రవీందర్



పెన్ పహాడ్ అక్టోబర్ 9 నిజం చెపుతాం:

మండల పరిధిలోని దుపహాడ్ రామాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారి ప్రాంగణంలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పెన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, ఎస్సై పెరిక రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు నిర్వహించిన.. కుంకుమ పూజ కార్యక్రమం చండీ యాగం లో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న సంతర్పణ కు హాజరైనభక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది అమ్మవారి కుంకుమ పూజ మరియు చండీయాగంలో అత్యధిక మంది మహిళ భక్తులు పాల్గొన్నారు.. రామాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారి ప్రాంగణంలో సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు నిర్వహించిన.. కుంకుమ పూజ కార్యక్రమం చండీ యాగం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ ఆర్తీ కేశవులు, మాజీ జెడ్పిటిసి కోటేశ్వరరావు, దొంగరి సైదులు, బొలిశెట్టి సైదులు ,బిట్టు వీరయ్య, దొంగరి సోమేశ్వరరావు, పిన్నమనేని సైదులు, మల్లెపల్లి వీరభద్రం, బిట్టు చిన్న సోమయ్య, జనార్ధన్ సునీల్ చింతమల్ల నవీన్, శ్రీను, సందీప్, కనకయ్య శ్యాంశన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ఆర్టీసీ డిపోలో బతుకమ్మ సంబరాలు



కోదాడ, అక్టోబర్ 09(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మహిళ ఉద్యోగస్తులు బతుకమ్మలను అలంకరించుకొని డిపో నందు బతుకమ్మ ను ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆట పాటలతో కోలాటలాడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి. శ్రీ హర్ష, సీఐ టి.నాగశ్రీ , సూపర్డెంట్ సిహెచ్. నాగిరెడ్డి, డిపో మహిళలు టి.భవాని, చుక్కమ్మ, శ్రీదేవి, రేణుక,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేగువేరా వర్ధంతి



చేగువేరా చిత్ర పటానికి నివాళి అర్పించిన పర్నె శివారెడ్డి

మరణం దేహానికే కాని,ఆలోచన కాదు

అన్యాయాన్ని ఎదిరించాలి

ప్రపంచంలో అన్యాయం ఎక్కడున్నా ప్రతిఘటించాలి అంటూ పిడికిలి ఎత్తిన మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి

చౌటుప్పల్,అక్టోబర్ 9(నిజం చెపుతాం):

జనసేన పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రం లక్కారంలో ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూచేగువేరా 1928 జూన్ 14 అర్జెంటినాలో పుట్టి ప్రపంచ దేశాల స్వేచ్ఛ కోసం పోరాడాడని మోటార్ సైకిల్ పై లాటిన్ అమెరికా దేశాలన్నింటినీ చుట్టివచ్చి,క్యూబా దేశానికి విప్లవంతో కాస్ట్రో తో కలసి స్వేచ్ఛని అందించాడన్నారు. గెరిల్లా యుద్ధానికి ఆద్యుడు,మిలిటరీ యుద్ధ వ్యూహ నిపుణుడు, సైన్యాధిపతి. అంతేకాదు డాక్టరు,గొప్ప రచయిత, వందలాది పత్రికలకు కోకొల్లలుగా వ్యాసాలూ రాసి ప్రజల్లో చైతన్యం తెచ్చిన విప్లవ వీరుడు అని కొనియాడారు. నిద్రపోతున్న జాతిని జాగృతం చేసి,మంచి కవిత్వం రాసిన విప్లవ కవని,జీవిత కాలంలోనే చాలా పుస్తకాలు రాసి ప్రచురించిన వ్యక్తి చేగువేరా అన్నారు. అతను గెరిల్లా యుద్ధతంత్రం మీద రాసిన పుస్తకాన్ని మిలిటరీ ఎక్స్పర్ట్స్ ఇప్పటికీ అధ్యయనం చేస్తుంటారని,09అక్టోబర్ 1967న బొలివియా దేశం కోసం పోరాడుతూ అమరుడయ్యాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి,మర్ల శ్రీశైలం,అంతటి లోకేశ్,పబ్బు కృష్ణ, కొండూరి రాజు,రేగులగడ్డ అద్విత,అర్నవ్ తదితర జన సైనికులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు గ్రామాలలో దుర్గ మాతకు పూజలు నిర్వహించిన బత్తుల విప్లవ్ కుమార్



చౌటుప్పల్ అక్టోబర్ 9(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ చౌటుప్పల్ మున్సిపాలిటీ మున్సిపాలిటీలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని లింగారెడ్డిగూడెం, తాళ్ళసింగారం గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాత ఆలయాల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బత్తుల విప్లవ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తాళ్ల సింగారం గ్రామంలోని దుర్గాదేవి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నేటి నుండి రామచంద్రపురంలో జూనియర్స్ అంతర జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 9..

నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం కృత్తి వెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో దివంగత మాజీ లోక్ సభ స్పీకర్ బాలయోగి జ్ఞాపకార్థం 9వ సబ్ జూనియర్స్ అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరుగుతాయని బాస్కెట్ బాల్ అసోసియేషన్ రామచంద్రపురం అధ్యక్షుడు డాక్టర్ సి.స్టాలిన్,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.చక్రవర్తి తెలిపారు.రాష్ట్ర మంత్రి సుభాష్ ఈ పోటీలు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ నెల 12వ తేదీన అమలాపురం ఎంపి గంటి. హరీష్ మాధుర్, రాజ్యసభ ఎంపి పిల్లి. సుభాష్ చంద్రబోసు పాల్గొంటారని తెలిపారు.

## ఆరికరేవులలో ఘనంగా సరస్వతి పూజలు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 9..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం ఆరికరేవులలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మూల నక్షత్రం పురస్కరించుకొని దుర్గామాత సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చకులు విద్యార్థులచే సరస్వతీ పూజా కార్యక్రమం నిర్వహించారు.పూజలో పాల్గొన్న విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు బహుకరించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం గ్రామంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాని పేర్కొన్నారు.

## శ్రీ విజయదుర్గ శక్తి పీఠంలో ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతుల పూజలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)అక్టోబర్ 9..,నిజం చెపుతాం న్యూస్. .పెదపూడి మండలం పుట్టకొండలో శ్రీ విజయ దుర్గ అమ్మ వారి శక్తి పీఠం లో దసరా శరన్నవ రాత్రులు సందర్భంగా దుర్గాదేవిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సతీమణి మహాలక్ష్మి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ..జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి అలంకరణలో ఈ రోజు దుర్గామాతను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెళ్ళూరులో సరస్వతి పూజ చేసిన విద్యార్థులు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 9..నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం మెళ్ళూరు శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా దుర్గామాత బుధవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు శంకరశాస్త్రితో పాటు అంద్రంగికి చెందిన వేదపండితుడు సురేష్ కుమార్ విద్యార్థులచేత సరస్వతీ పూజ చేయించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గంగుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ...అర్చకులు కొమ్మాళ్లపల్లి శంకర శాస్త్రి,యరుబండి సాయి ఇరువురు విద్యార్థులకు సరస్వతి డాలర్, పెన్ను బహుకరించినట్లు తెలిపారు.

## విజయవాడ సింగ్ నగర్ వరద బాధితులకు బట్టల పంపిణీ



ఏలూరు అక్టోబర్ 9 ( నిజం పత్రిక ప్రతినిధి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, వరదలతో అతలాకుతలమైన విజయవాడలోని సింగ్ నగర్ ప్రజలకు వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సింగ్ నగర్ లో మొదటి అపార్ట్మెంట్స్, మధ్యలో చివర మూడు ప్రదేశాలు లో వరదలలో ఇబ్బంది పడ్డ కుటుంబలకుసుమారు 600 మందికి బట్టలు, చీరలు, ఫాంట్స్ షర్ట్స్, చిన్ని పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు.కార్యక్రమం లో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి వై.వి కె ఎస్ ఎస్ ప్రసాద్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నట్లు వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పొనుగుపాటి వెంకటరమణ తెలిపారు.

## ఎంపీడీవో కి శుభాకాంక్షలు తెలిపిన పంచాయితీ కార్యదర్శులు



ఏలూరు అక్టోబర్ 7 (నిజం పత్రిక ప్రతినిధి): దెందులూరు నియోజకవర్గం, దెందులూరు మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కే శ్రీదేవికి మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు సోమవారం దెందులూరు మండల కార్యాలయంలో ఎంపీడీవో కి పూల బొకేలతో స్వాగత శుభాకాంక్షలు పలికారు.ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం కార్యదర్శి స్తానిస్ బాబు, జోగన్నపాలెం పంచాయతీ కార్యదర్శి జి టి ఆనంద్ కుమార్, సానిగూడెం కార్యదర్శి ఎన్. రవి కిషోర్, కార్యదర్శి శ్రీరామదాసు, కార్యదర్శి ఆదిలక్ష్మి, మేదినరావు పాలెం కార్యదర్శి సుమలత,దెందులూరు-3 సచివాలయం కార్యదర్శి షరీఫ్, గంగన్నగూడెం కార్యదర్శి ఉషారాణి, గాలాయ గూడెం కార్యదర్శి సయ్యద్ బాజీ, ముప్పవరం కార్యదర్శి ప్రేమ కుమారి ఎంపీడీవోను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ యార్డు సెక్రటరీ పాత పద్ధతులు మార్చుకోండి



ఆదోని అక్టోబర్ 10 (నిజం చెబుతాం) వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి గత నియంతల ప్రభుత్వములో పనిచేసిన అలవాట్లు మార్చుకోవాలని అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ డిమాండ్ చేసారు.ఎందుకంటే మార్కెట్ యార్డు మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ పరిధిలోకి వస్తుందని ప్రభుత్వ కార్యక్రమాలు ఏవి జరిగిన కౌన్సిలర్ కు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా,ప్రజాప్రతినిధినైన నన్ను తీవ్రంగా అవమానం పరుస్తున్నారని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వములో ఏకార్యక్రమం జరిగినా అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్ని తానై మార్కెట్ యార్డు లో కార్యక్రమాలు చేసేవారిని, ఇప్పుడు ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం కొలువుదీరి నాలుగు నెలలు అవుతున్నా వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి తన పాత పద్ధతులు మానుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వములో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలను పాల్గొనేలా చూడాలని పదే పదే చెబుతున్న కూడా మార్కెట్ యార్డు కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిలో మార్పు రావడం లేదని అన్నారు బుధవారం మార్కెట్ యార్డులో జరిగిన సబ్సిడీ పప్పుశెనగల పంపిణీ ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి సైతం పిలవకపోడం మార్కెట్ యార్డు సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి మరియు వ్యవసాయ అధికారిణి ఎడిఎ అరుణకుమారి గారి నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా భావిస్తున్నానని ఆవేదన చెందారు .ఈ విషయముపైన తప్పకుండా మా ఎమ్మెల్యే పార్థసారథికి జాయింట్ కలెక్టర్, మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతానని తెలియచేసారు.

## కేజీబీవీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు



బలిజిపేట ఎంఈఓ -1 సామల సింహాచలం

పార్వతీపురం అక్టోబరు 9(నిజం చెపుతాం ప్రతినిధి) : బలిజిపేట మండలం వంతరాం లో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధ నేతర సిబ్బంది ఉద్యోగ నియామకాలకు (పొరుగు సేవల ప్రాతిపదికన) ఈనెల 15వ తేదీలోగా అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేజీబీవీలో చౌకీదార్ 1, హెడ్ కుక్ 1, అసిస్టెంట్ కుక్ 1 మొత్తం మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఈ నియామకాలకు వయో పరిమితి ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు 42 ఏళ్ళు, ఎస్సీ ఎస్టీ,బీసీ లకు 47 సం. వరకు, దివ్యాంగులకు 52 ఏళ్ల వయస్సు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఈ పోస్టులకు అర్హులైన, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 15 వ తేదీలోగా మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంఈవో తెలిపారు.

## అందరికీ అమ్మవారి దీవెనలు ..ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం అక్టోబరు 9(నిజం చెపుతాం ప్రతినిధి) : దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని పార్వతీపురం పట్టణంలో ని కొత్తవలస నవదుర్గ అమ్మవారి ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర దర్శించుకున్నారు. బుధవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సరస్వతి దేవి అవతారంలో అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలు అంతా బాగుండాలని అన్నారు. పట్టణ అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం , జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం అభివృద్ధే ధ్యేయం

**ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం అక్టోబరు 9(నిజం చెపుతాం ప్రతినిధి) : పురపాలక సంఘ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. పార్వతీపురం పురపాలక సంఘంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశంలో నిర్వహించారు. పట్టణంలో పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత మరింత పెంచాలని లక్ష్యంగా సంబంధిత అధికారులు సిబ్బంది పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీటి వెతలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని ఆర్థిక భారం పడకూడదని చెత్త పనులు రద్దు చేసిందని గత ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి వర్గాలపై చెత్త పన్ను విధించి ఆర్థిక భారం అవుతుందని దాని నుంచి కూటమి ప్రభుత్వం ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే వివరించారు. వీధి దీపాల నిర్వహణ సక్రంగా ఉండాలని ఎక్కడైనా లైట్లు పాడైతే తక్షణ వాటిని ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పన్నుల విషయంలో తొలిత నుంచి ప్రణాళిక బద్ధంగా వెళ్లి పురపాలక ఆర్థిక పరిపుష్టికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వివిధ శాఖలపై ఉన్న సమస్యలను ప్రస్తావించారు వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అన్న అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెస్ అకాడమీ,ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 9..నిజం చెపుతాం న్యూస్..

ఏదేవీ నవరాత్రుల సందర్భంగా విశిష్ట చండీహోమంలో పాల్గొన్న మంత్రి

ఏనిడదవోలులోని గోపవరం శ్రీ గుబ్బాలమ్మ వారి దేవాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి

ఏరాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని కాంక్షించిన మంత్రి

చెస్ క్రీడకు ఎంతో ప్రాచుర్యముందని, ఇష్టంతో, దీక్షతో ఆడే ఆటగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెస్ ను అభివర్ణించారు.బుధవారం రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో చెస్ అకాడమీ మరియు ట్యూషన్ సెంటర్ ను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ స్థాయిని, నైపుణ్యాన్ని మేధస్సును పెంచుకునేందుకు ఇది చక్కటి వేదిక అని తెలిపారు. చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు.అనంతరం శ్రీరాంనగర్ లోని అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విశిష్ట చండీహోమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తర్వాత నిడదవోలులో సమీపంలోని గోపవరం శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. చిన్నారులకు నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు. రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కాంక్షించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంత్రి ఆశీర్వచనం అందుకున్నారు.

## కొత్తూరులో వీణపాణి సరస్వతి అలంకరణలో దుర్గామాత దర్శనం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 9..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం కొత్తూరు రోడ్డులో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా బుధవారం దుర్గామాత మహాసరస్వతి వీణపాణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత వేద పండితులు సరస్వతి పూజలు చేయించారు.భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## కండక్టర్ రహీం సాహెబ్ కు దసరా పురస్కారం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 9-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ప్రతిభా మూర్తులకు ఉచిత సేవాభావంతోసమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించే వారికి గౌరవ ప్రదంగా తమ ట్రస్టువిశిష్ట కళా రూపాలకు తమ తమ కళా నైపుణ్యం ఉన్న ఉత్తమ కళాకారుల గౌరవార్థం అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ వారు దసరా ఉత్సవాలు -2024 ప్రకటించింది. పొన్నూరు పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కవి గాయకుడు షేక్ రహీమ్ సాహెబ్ కు దసరా పురస్కారం -2024 హైదారాబాద్ లోని త్యాగరాయ గాన సభలో అవని వారధి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పి.నర్సింగ్ గౌడ్ మెమెంటో,దుస్సాలువతో ఘనం గా సన్మానించారు. ఈ కార్య క్రమం లో ట్రస్టు సెక్రటరీశ్రీమతి అర్చనా అగర్వాల్, జిహెచ్ యం సి కార్పొరేట్ అరుణ కుమారి,సావిత్రి భాయ్ పూలే ఫౌండేషన్ అధ్యక్షుడుగోపి బోయ , ఆంధ్ర,తెలంగాణా సాహితీ కవులు కళాకారులు పాల్గొన్నారు.

## నవంబర్ నెల నుండి రేషన్ డిపోల ద్వారా కందిపప్పు సరఫరా



ఏలూరు, అక్టోబరు 9 ( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు జిల్లాకు అక్టోబరు మాసానికి 240 టన్నులు కేటాయించడం జరిగిందని, ఆమేరకు జిల్లాలోని అన్ని రేషన్ డిపోలకు సరఫరా చేయడం జరిగిందని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి తెలిపారు. సంబంధిత కందిపప్పు ఎండీయూ ఆపరేటర్ల ద్వారా కార్డుదారులకు సరఫరా చేయడం జరుగుతున్నదన్నారు. అదే విధంగా నవంబరు మాసానికి కేటాయింపుకోసం సివిల్ సప్లైయిస్ ప్రధాన కార్యాలయం వారు వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆదేవిదముగా బహిరంగ మార్కెట్ లోప్రస్తుతం కిలో కందిపప్పు రూ. 165/- లు ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం వారు నవంబర్' 2024 నుండి వినియోగదారులందరి శ్రేయస్సు కొరకు రేషన్ డిపోల వద్ద మొత్తం కార్డుదారులకు కందిపప్పును విక్రయించేలా అందుబాటులో ఉంచి, సబ్సిడీపై కిలో రూ.67/- లకు కందిపప్పును సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

# 28 టన్నుల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 9- అక్టోబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు లో అక్రమంగా తరలిస్తున్న 28 టన్నుల రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి చేబ్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ వివరాల ప్రకారం నారాకోడూరు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వట్టిచెరుకూరు మండలం చమల్లమూడి నుంచి గుజరాత్ కు తరలిస్తున్న లారీలను తనిఖీ చేశామన్నారు. రెండు వాహనంలో 28 టన్నుల రేషన్ బియ్యం గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అర్హులైన రైతులందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు



రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (అక్టోబరు 9( అర్హత కలిగిన రైతులందరకి కిసాన్ క్రెడిట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ వీడియో కాన్ఫెరెన్స్ హాలు నుండి ఐ టిడి ఏ పి.ఓ.లు, జిల్లా వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, సెరీ కల్చర్, కాఫీ బోర్డు, స్పైసెస్ బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాగు చేస్తున్న కాఫీ, ఉద్యానవన తోటలు, జీడి తోటలు, రబ్బరు తోటలు పెంపకం, మిరియాలు సాగులో రైతులు పొందుతున్న ఆదాయం, మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలపై సమీక్షించారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించడానికి అవరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బ్యాంకు లింకేజీ అందించాలని సూచించారు. రంప చోడవం డివిజన్ పరిధిలో 34 వేల మంది రైతులు 64 వేల ఎకరాలల్లో జీడి తోటల 3180 ఎకరాల్లో జాఫ్రా తోటలు పెంచు తున్నారని చెప్పారు. 3 వేల మంది రబ్బరు సాగు చేస్తున్నారని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఉత్పత్తులవిక్రయాలకు డిజిటల్ తూనికయంత్రాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

# నాణ్యమైన కాఫీ పళ్ళు సరఫరా చేసే లా లైజాన్ వర్కర్లద్వారా అవగాహన కల్పించాలని ఐటీడీఏ పీవో అభిషేక్



నిజం న్యూస్ జీకే విధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 9 )పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ 1.9 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని, 75 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పళ్లు దిగుబడులు వస్తున్నాయన్నారు. గత ఏడాది కాఫీ రైతులకు కాఫీ పళ్లు కిలోకు రూ.43 లు చెల్లించామని దానికి అదనంగా మరో మూడు రూపాయలు బోనస్ గా అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది రెండు వేల టన్నుల కాఫీ పళ్లు సేకరణ లక్ష్యంగా నిర్దేశించామని స్పష్టం చేసారు. నాణ్యమైన కాఫీ పళ్లు సరఫరా చేసే లా లైజాన్ వర్కర్లద్వారా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పామాయిల్ సాగుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ఉద్యాన వన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రంపచోడవరం పి. ఓ . కె. సింహాచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, కాఫీ బోర్డు డి.డి. రమేష్, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి, జిసిసి డి. ఎం లు సింహా చలం, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జెర్రీల ,మొండిగడ్డ పంచాయతీలలో రైతులకు అవగాహన కార్యక్రమం




నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 9) జికే వీధి

గూడెం కొత్త వీధి మండలం జెర్రీల ,మొండిగడ్డ పంచాయతీలలో గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆడప ప్రియాంక, కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు, సేంద్రియ ఎరువులు, పద్ధతిలో మెలకువలు , చీడపీడల నివారణ ,రైతులకు ఈ క్రాఫ్ట్ కోసం వాటి ఉపయోగాలు వివరించారు. భూసార పరీక్షలు, ఏ భూమిలోలో, ఏ పంటలు వెయ్యాలి, రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గబులంగి హరిబాబు , కూటమి నాయకులు జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి,వార్డు మెంబర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ శశాంక్, సభ్యులు కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సెక్రెటర్స్ కు ఘన సన్మానం





నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 9 )పాడేరు అల్లూరి జిల్లా, గూడెం, జీకే, వీధి, మండలం, గాలికొండ, ఎ, ధారకొండ కు, సంబందించినటువంటి, సెక్రటరీ లు, రాదా కు మరియు,అరుణకుమారి కు గాలికొండ ఏ దారకొండ పంచాయితీ , సచివాలయం, సిబ్బంది అందరూకలిసి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ ఇద్దరు పంచాయతీలలో ప్రజలకు చేసిన సేవలను, ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని అ రెండు పంచాయితీ ప్రజలు ఈ సందర్భంగా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు

# నూతి బంధ గ్రామంలో మంచినీటి కష్టాలు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 9) గూడెం కొత్త వీధి మండలం రింతడా పంచాయతీ పరిధిలో ఉన్న నూతి బంధ గ్రామస్తులకు మంచినీటి కష్టాలు బోరు పాడై నాలుగు రోజులు అవుతున్న గ్రామ పంచాయతీకి సమాచారం అందించినప్పటికీ ఇప్పటిదాకా ఏ అధికారి ఏ ప్రజా ప్రతినిధి కూడా వచ్చి మా గ్రామానికి సందర్శించలేదని ఆ గ్రామ మహిళలు కాళీ నీళ్ల బిందెలు పట్టుకొని రింతాడా రోడ్లో నిరసన తెలిపారు,వెంటనే ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ స్పందించి మంచి నీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రులు, శాసనసభ్యులు



తూర్పుగోదావరి జిల్లా (కొవ్వూరు)అక్టోబర్ 9...నిజం చెపుతాం న్యూస్..

కొవ్వూరు నియోజకవర్గం కాపవరంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని”రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,రాష్ట్ర పర్యటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టు మేన్ కమిటీ సభ్యులు,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ వీర పాండియన్,జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి , జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రామడు, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు.





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)9- అక్టోబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించుకుని విద్యార్థులు దాండియా, బతుకమ్మ, గర్బా సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురిలో కలవలేకపోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా, గర్బా నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విద్యార్థులకు తెలియజేశారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏ రూపంలో ఉన్నా... అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృంద స్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఈ విధంగా నృత్యాలు చేయడం వల్ల శరీరం మొత్తానికి వ్యాయామంతో పాటు, గుండెకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరిపోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 11 వరకు దరఖాస్తులు స్వీకరించబడును: ఎక్సైజ్ సీఐ రమేష్..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)9- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల స్వీకరణ పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పొన్నూరు ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ రమేష్ బాబు అన్నారు. బుధవారం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇవాల్టితో దరఖాస్తుల గడువు పూర్తి కానుండగా 11 వ తారీకు వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. పొన్నూరు ఎక్సైజ్ పరిధిలోని 12 షాపులకు 11 వ తారీకు వరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.

# ములుకుదురులో పొలం పిలుస్తుంది కార్యక్రమం




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 9- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రైతు విభాగ కార్యదర్శి బోర్రు రామారావు మాట్లాడుతూ వరి పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు 20 నుంచి 25 కేజీల పొటాష్ తో పాటు 30 కేజీల యూరియాను కలిపి చల్లాలని సూచించారు. రైతులు యాజమాన్య పద్ధతిని పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో డేగల వెంకట్రామయ్య సూచించారు. గ్రామ రైతులు, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పెదవలస డి డి ఓ కార్యదర్శికి ఘన సన్మానం

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 9) గూడెం కొత్త వీధి మండలం లో పెదవలస పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్న మర్రి సోమరాజు (డిడిఓ కార్యదర్శి) బదిలీ ఆయన సందర్భంగా కిట్లంగి బాలకృష్ణ సమక్షంలో సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్స్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది

# వాగ్దేవి అమ్మా... చిన్నారుల పూజలు అందుకోవమ్మా...

సరస్వతీ పూజలో 300 మంది విద్యార్థులు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 9: వాగ్దేవి మాత, విద్యారూపిణి, సరస్వతీ దేవికి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. పండితుల ఆధ్వర్యంలో కనుల పండుగ మాదిరిగా సరస్వతి దేవి పూజ కార్యక్రమాలు జరిగాయి.. 300 మంది చిన్నారులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.. గోకవరం వీరభద్రుని గద్దెలో వెలసిన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహొత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయమంతా కంచర్ల నరసింహమూర్తి, వారి కుమారులు ప్రకాష్, నాగేశ్వరావు కుటుంబ సభ్యులచే పుష్ప అలంకరణ చేయించారు.అమ్మవారు సరస్వతి అలంకారం కావడంతో గద్దెలో సుమారు 300 మంది పైగా చిన్నారులతో ఆలయ అర్చకులు రాజా శర్మ కుమార్ శర్మ సరస్వతి పూజ నిర్వహించారు. ఈ విధంగా చిన్నారుల సరస్వతి పూజ చేయడం వలన చిన్నారులు మంచి జ్ఞానంతో పాటు విద్య, అభివృద్ధి, ఆయుష్షు, ఆరోగ్యం కలుగుతాయని నమ్మకంతో ప్రతి సంవత్సరం ఈ విధంగా పూజ చేసుకొని అమ్మవారి దీవెనలు పొందుతారని అన్నారు. సరస్వతి పూజలో కూర్చున్న చిన్నారులకు సభ్యుల సహకారంతో అమ్మవారి ప్రతిమ, పుస్తకాలు, పెన్నులు, కాపీ రైటింగ్ పుస్తకాలు, బిస్కెట్ ప్యాకెట్లు, రబ్బరుల మ్యాజిక్ స్లేట్ అందించారు. అనంతరం చిన్నారులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. మూలా నక్షత్రం కావడంతో అమ్మవారికి భక్తులు తెల్లవారుజాము నుండి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

# నాగశివలింగం అపహరణపై జిల్లాకలెక్టర్ ఆదేశాలతో...

.....టుటౌన్ పోలీస్ ల దర్యాప్తు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 9:కాకినాడ సూర్యారావు పేట బాలత్రిపుర సుంద రి శివాలయ కోనేరు ఆవరణలో నాగశివ లింగం ఏకశిలా ప్రతిమ అపహారణపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆధ్యాత్మిక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు జిల్లా కలెక్టర్ ను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో గత సోమవారం కోరారు. బుధవారం ఉదయం టుటౌన్ పోలీస్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. టుటౌన్ సి ఐ అప్పలనాయుడు ప్రాథమిక సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఇ.వో ను సంప్రదించి తదుపరి కార్యాచరణను పై అధి కారులకు నివేదిస్తామన్నారు. సిబ్బంది రమణ రాజు నుండి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ సందర్భంగా రమణ రాజు మాట్లాడుతూ 2018లో కోనేరు నీరు తోడించి 3 రోజుల పాటు యాగాలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్త ప్రముఖ శివాలయాల నుండి ముగ్గురు పీఠాధిపతుల ద్వారా వచ్చిన 18మంది ఆగమశాస్త్ర మహావేద పండితులతో కోనేరు గట్ల మీద అమ్మవారి స్వరూప 6 శిలా విగ్రహాలు నైరుతిలో నాగశివ లింగం ప్రతిష్ట చేశారన్నారు. వీటికి కొన్నాళ్ళు అభిషేక విధులు చేయించిన శివాలయం అధికారులు గత మూడేళ్ల నుండి అపరిశుభ్రతలో వదిలి వేయడం వలన కోనేరు చిట్టడవిగామారిం దన్నారు. ఈ తీరు అమంగళకర మని దేవా దాయశాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. పూర్వ కలెక్టర్ సతీష్ చంద్ర పూర్వ ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ రూ.35 లక్షల మున్సిపల్ నిధులు రూ. 85లక్ష ల నియోజకవర్గ ప్రత్యేక నిధులతో వాకింగ్ ట్రాక్ తో పార్కుగా మహాశివుని భారీవిగ్రహ ప్రతిష్టతో అభివృద్ధి చేసిన కోనేరు నిర్వహణ పట్ల బాధ్యత వహించాల్సిన దేవాదాయశాఖ ఇవో శ్రద్ధ చేయకపోవడం వలన డంపింగ్ యార్డ్ గా ఖాళీ మద్యం సీసాల కోనేరుగా తయారయ్యిందన్నారు. ఈ దుస్థితి పై కార్పోరేషన్ ఎండోమెంట్స్ అధికారులు పట్టించు కోకపోవడం వలన జిల్లాకలెక్టర్ కు పిర్యాదు చేయగా కోనేరు ఆవరణ పరి శుభ్రం కాబడిందన్నారు. ఈ క్రమంలోనే నైరుతి దిక్కున వుండాల్సిన నాగశివలింగం లేక పోవడంతో గత నెల 25న ఈ విషయాన్ని అధికారులకు తెలిపినా బాధ్యత వహించలేదన్నారు. నాలుగు నెలల క్రిందట కొంతమంది వచ్చి నాగ శివలింగాన్ని పెకలించి పట్టుకుపోయి నట్టుగా సమాచారం తెలిసిన మేరకు పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలనిరమణరాజు గ్రీవెన్స్ ద్వారా కోరారు. కోనేరు ఆవరణలో అమ్మ వారి శిలా విగ్రహాలకు రక్షణ లేకుండా పూజా విధులు లేకుండా శివాలయం ఎదురుగా అమంగళకర తీరు కొనసాగడం మంచిది కాదని హితవు కోరుతున్నారు. దేవాదాయ శాఖ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అంతర్జాతీయ బాలల దినోత్సవం...

కురవి,నిజంచెపుతాం,అక్టోబరు,09: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కె. వీరబాబు,ఎం.పి.ఓ ఎం.డి గౌస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి సమక్షంలో జరిగిన బాలల సంరక్షణ పై ఉద్దేశించి ఎంపీడీవో కె.వీరబాబు,కురవి ఎస్సై జి.సతీష్ మాట్లాడుతూ...బాలికల సంరక్షణలో ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని వారి తల్లిదండ్రులకు హితబోధ చేశారు.బాలికలు ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా చూసుకోవాలని,పిల్లల పట్ల తల్లిదండ్రులు సమాజంలో మంచి చెడుల గురించి వివరించాలని పెద్దవారిపట్ల బాధ్యతగా ఉండాలని పిల్లలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం, సత్యనారాయణ,సి.సి. బెల్లం కృష్ణ,విఓఏ లు,విఓ మెంబర్లు, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు,బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## హెూప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

ఏటూరునాగారం అక్టోబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: గత అయిదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహన పై నిర్వహిస్తున్న హేచ్ పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ మరియు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ తో ఛారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ వారు విజయం సాధించారు. ములుగు జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్స్ జిల్లా ఎస్ పి డాక్టర్ శబరీష్ పంపిణి చేయటం జరిగింది. ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య హెూప్ సంస్థ కార్యక్రమాలకు 20,000 రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలభారిన పడకుండా ఉండడానికి క్రిడాలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. హెూప్ సంస్థ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి అని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ ,ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దనసరి సూర్య ,జిల్లా పోలీస్ అధికారులు ,హెూప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎల్బీ స్టేడియానికి బయలుదేరిన డిఎస్సి ఉద్యోగ అభ్యర్థులు

ఏటూరునాగారం (ములుగు) అక్టోబరు9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: 2024 డీఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా ములుగు జిల్లా నుండి 178 మంది అభ్యర్థులు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోవడానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కి హాజరు కావడం జరిగింది. వీరిని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావడానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ఆధ్వర్యంలో 4 బస్సులు ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట మరియు ములుగు నుండి ఏర్పాటు చేసి, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నలుగురు లైజనింగ్ ఆఫీసర్లు, 8 మంది సహాయలైనింగ్ ఆఫీసర్లు, ప్రతి బస్సుకి మెడికల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి ఏర్పాటు చేసి హైదరాబాద్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ లు ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది.



## బాధితుల కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 9(నిజం చెపుతాము ) కోనాపురం గ్రామానికి చెందిన ఉప్పుల సాయిలుమృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటం ముందు నివాళులర్పించి అనంతరం సాయిలు గారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.జోజీపేట గ్రామానికీ చెందిన కొండవీటి శౌరయ్యమృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, తదితరులు ఉన్నారు



## జిల్లా మున్నూరు కాపు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా కూరగాయల కొమురయ్య

వేములవాడ,అక్టోబర్ 9,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర మునర్ కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వేములవాడ పట్టణానికి చెందిన కూరగాయల కొమరయ్యకు జిల్లా మునూరుకాపు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందని వారన్నారు ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మున్నూరు కాపు అభ్యున్నతికి తోడ్పడుతానని వారన్నారు.



## నిరుపేదల ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ:

తంగళ్లపల్లి, అక్టోబర్9, (నిజం చెపుతాం)నిరుపేదల కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుందన్న ప్రవీణ్ జె టోనీ:తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎప్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని, సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు టోనీ కి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు: ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, డైరెక్టర్ పొన్నాల పరుశురాం, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూపతి, కాంగ్రెస్ సేవ దళ్ జిల్లా ప్రెసిడెంట్ మోర రాజు, ఫిషర్ అధ్యక్షులు ఇటుకల మహేందర్, సత్యనారాయణ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి, సుద్దాల కరుణకర్, మోర లక్ష్మీ రాజం, చందు, శ్రీనివాస్, సాయి బండి పరుశురాం తదితర నాయకులు పాల్గొన్నారు.



## మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్

### - వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ,అక్టోబర్ 9,(నిజం చెపుతాం)ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూవేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన ఎండి యూసుబ్ , తండ్రి ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పనిచేస్తున్నానని, మల్యాల గ్రామనికి చెందిన రొండి చంద్రయ్య అను వ్యక్తికి, అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ, పీసరి శ్రీనివాసుల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి,అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చని మరియు డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి, అతని నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేసినారు. ఇదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్య కు కూడా అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేసినారు.ఇట్టి ఫిర్యాదు పై చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు కాగా గతంలో చొక్కాల వనజ మరియు కీసర శ్రీనివాస్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది. అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ఎండి యూసుబ్ ను అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు.



## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ 10,000/- ఆర్థిక సాయం

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 9 ( నిజం చెపుతాం ):- కడ్తాల్ మండలం పరిధిలోని గానుగుమర్ల తండ గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతో ఈ రోజు ఉదయం 6 గంటలకు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కానుగు బావి చేరుకొని బిచ్చి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం కడ్తాల్ మండలం పరిధిలోని రావిచెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000/- వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్,డైరెక్టర్ సేవ్య నాయక్,మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉప సర్పంచ్ శారదా,పాండు, రైతు సమితి సభ్యులు నరసింహ,డైరెక్టర్ లాయక్ అలీ,మాజీ వార్డు సభ్యులు భీమన్,లక్ష్మణ్, నాయకులు లక్ పతి,శ్రీను, రాజు,బిచ్చియ్య, టిక్, లాల్ కిషన్,చందర్,కోటియ్య, పాండు, సేవ్య,లక్ష్మణ్,రవి,గోపి,శంకర్, జె డిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్,నర్సింగ్, జగన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏదుల మండల కేంద్రానికి అన్ని రకాల కార్యాలయాలు కావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

### - ఏదుల మండల సాధన సమితి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 09 (నిజం చెపుతాం)ఏదుల మండల సాధన సమితి ఆధ్వర్యంలో మండలానికి కావాల్సిన కార్యాలయాలు అయిన యం.ఈ.ఓ ఆఫీస్,యం.ఏ. ఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్,యం.పి.డి. ఓ,మహిళా సమైక్య భవనం, మండల వైద్యారోగ్య అధికారి, పశువైద్య అధికారి,మరియు మండలానికి పరిపూర్ణమైన మండలం కావాలని ఏదుల మండల సాధన సమితి జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది. దానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఏదుల మండల సాధన సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏదుల మండల సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సాకలి మశన్న, దొడ్ల రాములు, పరుశరాములు, రమేష్, మహమ్మద్, పగడాల రవి పాల్గొన్నారు



## సుందరయ్య నగర్, వినాయక నగర్ కనకదుర్గ అమ్మవార్ల ను దర్శించుకున్న ఎస్ఐలు

### - ఎస్సైలు మెడ ప్రసాద్, రంజిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 9 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరులో దేవీ నవరాత్రులను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న సుందరయ్య నగర్ ఆర్ఆర్ ఉత్సవ కమిటీ, వినాయక నగర్ ఉత్సవ కమిటీ దేవీ నవరాత్రులను నిర్వహిస్తున్న మండపాలను మణుగూరు ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్ కుమార్ ఇరువురు దర్శించుకున్నారు. వినాయక నగర్ అన్నదాన మహెూత్సవానికి హాజరైన ఎస్సై మెడ ప్రసాద్, ఎస్సై రంజిత్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆర్ఆర్ ఉత్సవ కమిటీ వారు శాలువాలతో సత్కరించారు. ప్రతి దసరాకు దేవీ నవరాత్రుల నిర్వహిస్తున్న కమిటీలను ఎస్ఐలు అభినందించారు ఇలా అమ్మవారిని అందరూ ఏకమై పూజిస్తూ కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. తదుపరి ఎస్సైలు మాట్లాడుతూ నవరాత్రులు పూజించిన అమ్మవారిని ఊరేగింపు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలు దగ్గరుండి చూసుకోవాలని జాగ్రత్తలు వహించాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ ఆర్ఆర్ ఉత్సవ కమిటీ సభ్యులు, వినాయక నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ కు తరలిన డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులు

### - జెండా ఊపి బస్సులు ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల,అక్టోబర్ 09(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ఫలితాలను విడుదల చేసి, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్లో నియామక పత్రాలు అందజేయనుండగా, రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి తరలివెళ్లారు. మూడు బస్సుల్లో 130 మంది తరలి వెళ్లే వాహనాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్ జి టీ, భాషా పండితులు, పీఈటీ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు మొత్తం కలిసి దాదాపు 130 మంది అర్హత సాధించారని వెల్లడించారు. వీరందరికీ హైదరాబాద్లో ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారని వెల్లడించారు. మూడు వాహనాలకు ఆరోగ్య, పోలీస్ సిబ్బందిని కేటాయించారు. అలాగే ఒక్కో బస్సుకు ఎంఈఓలను లైజెన్ ఆఫీసర్ గా నియమించి, వారిని పంపించారు. వీరి వెంట జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## తన సొంత కర్చుతో జీపీ సిబ్బందికి బట్టలు పంచిన కాంగ్రెస్ నేత

తంగళ్లపల్లి, అక్టోబర్ 9, (నిజం చెపుతాం) బతుకమ్మ , దసరా పండుగ సందర్భంగా తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామ పంచాయతి సిబ్బందికి ఆరుగురికి చీరలు, వస్త్రాలు తన సొంత కర్చుతో పంచి పెట్టిన కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, భరత్ గౌడ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన జీపీ సిబ్బంది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవీందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ ఫలితాలలో శ్రీ జయశంకర్ అకాడమీ ప్రభంజనం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 09 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం గతంలో 11065 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అయితే వనపర్తి లోని శ్రీ జయశంకర్ అకాడమీలో కోచింగ్ తీసుకున్న వారిలో 30 మంది అభ్యర్థులకు టీచర్ ఉద్యో గాలు రావడం జరిగింది. ఒకేసారి 30 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల శ్రీ జయశంకర్ అకాడమీ యజమాన్యం మరియు విద్యావంతులు తల్లిదండ్రులు మేధావులు సెలక్ట్ అయిన అభ్యర్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.గత 8 సంవత్సరాల నుండి శ్రీ జయశంకర్ అకాడమీ వేలాదిమందికి వివిధ పోటీ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్ ఇచ్చి ఎంతోమంది అభ్యర్థులను ప్రభుత్వ ఉద్యోగాలుగా తీర్చిదిద్దడం జరిగింది. అకాడమీ డైరెక్టర్లు విజయ్ మోహన్, కళ్యాణ్ ప్రసన్న తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు విద్య వ్యవస్థలు వారి భావన విద్యార్థులకు విద్యా ప్రమాణాలు నైపుణ్యాలు పెంపొందించే విధంగా నవతరాన్ని అందించే విధంగా ఉండాలని యజమాన్యం తెలిపారు. మేము పడ్డ శ్రమకు కష్టానికి ఫలితం దక్కిందని తల్లిదండ్రుల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ జయ శంకర అకాడమీ కోచింగ్ తీసుకోవడం వలన సీనియర్ ఫ్యాకల్టీ భావన మాకు ఎంతో ఉపయోగపడిందని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కలెక్టర్ చే సన్మానం ఉంటుందని అకాడమీ డైరెక్టర్లు విజయ మోహన్,కళ్యాణ్ ప్రసన్న తెలిపారు.



## మాతా శిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 09 (నిజం చెపుతాం)గురువారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాతా శిశు మరణాలు, సంరక్షణ చర్యల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు జిల్లాలో జరిగిన మాతృ మరణాలు, శిశు మరణాలు అందుకు గల కారణాల పై సమీక్ష నిర్వహించారు.జనవరి నుండి సెప్టెంబర్ వరకు 4 మాతృ మరణాలు జరుగగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 56 శిశు మరణాలు జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మాతృ మరణాల పై కలక్టర్ ఒక్కో కేసు వారీగా కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న గర్భిణీల ఆరోగ్యం పై మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తప్పనిసరిగా పూర్వ ఆరోగ్య పరిస్థితుల పై వివరాలు అడిగి తెలుసుకోవాలని అవే విషయాలు ఏ.ఎన్.సి చెకప్ లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా హై రిస్క్ ఉన్న గర్భిణీలకు ఈ.సి.జి సైతం చేయాలని సూచించారు.జిల్లాలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 56 శిశు మరణాలు జరగటం పై కేసు వారీగా కారణాలు రాత పూర్వకంగా ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ ను ఆదేశించారు. వీపనగండ్ల, మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎక్కువ శాతం సి.సెక్షన్ ద్వారా ప్రసవాలు ఎందుకు జరుగుచున్నయని ప్రశ్నించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ నియామకం జరిగినందున అదేవిధంగా లేబర్ వార్డులో ఎయిర్ కండిషన్ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించినందున ఇక నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ యొక్క త్రైమాసిక ఏ.ఎన్.సి నమోదు సకాలంలో ఖచ్చితంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించి మొదటి ఏ.ఎన్.సిలు తప్పని సరిగా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, గైనకాలజిస్ట్ డా. కిరణ్మయి,స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్,డా. సాయినాథ్ రెడ్డి,ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ మండల ఎమ్మార్వో రవికుమార్ ని మర్యాదపూర్వం కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్



తల్లాడ అక్టోబర్ 9 (నిజం చెప్తాం) తల్లాడ మండలంలో ఎమ్మార్వో రవికుమార్ ని మర్యాదపూర్వం కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేలూరి చిన్న ఏసు ఎమ్మార్వో తో ఓ 20 నిమిషాలు మాట్లాడుతూ 2013 చట్ట ప్రకారం గవర్నమెంట్ హాస్పిటల్ ఇంటర్నల్ కమిటీ వేయాలని మాట్లాడుతూ ఎమ్మార్వో ఆఫీస్ నందు కమిటీ వేయాలని అడగగా వెంటనే స్పందించి ఇంటర్నల్ కమిటీ ఫామ్ చేయడం జరిగినది ఈ యొక్క కమిటీలో గవర్నమెంట్ ఎంప్లాయిస్ నలుగురు సోషల్ గా పనిచేసి వాళ్లని ఒకలనివేయాలని నిర్మించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్ కమిటీలు నెంబర్లు నెంబర్ వన్ స్టాలిన్ సీనియర్ అసిస్టెంట్ నెంబర్ 2 శ్రీనివాసరావు జూనియర్ అసిస్టెంట్ నెంబర్ 3 జానీ షరీఫ్ బెగ్ నెంబర్ 4 రికార్డు అసిస్టెంట్ నెంబర్ 5 హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తేలూరి చిన్న యేసు ఈ ఐదుగురు సమక్షంలో అధికారుల సమక్షంలో కమిటీ ఫామ్ చేయడం జరిగినది ఈ యొక్క కమిటీకి ప్రోత్సాహం ఇచ్చినటువంటి ఎమ్మార్వో వారి బృందానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# ఎరువు దోపిడి




టేకులపల్లి అక్టోబర్ 09 (నిజం చెపుతాం న్యూస్): టేకులపల్లి మండలంలో వ్యవసాయ పంటలు సాగు ముమ్మరమైన నేపథ్యంలో యూరియా డిమాండ్ అధికంగా ఉంది. ఇదే అదనుగా భావించిన యూరియా హోల్ సేల్ డీలర్లు కొందరు అధిక ధరలకు రిటైల్ డీలర్ల కు అందిస్తుండడంతో అసలు ధరకు మించి బ్లాక్ ధర జోరుగా సాగుతోంది. 45 కేజీల బస్తా రూ. 266.50 పైసలకు ఎంఆర్పీ ధర ఉండగా గ్రామాల్లో డీలర్లు యూరియా బస్తా రూ.350కి పైగా అమ్మకాలు సాగిస్తున్నారు. కొంతమంది యూరియాతో పాటు ఇతర ఎరువులకు లింక్ పెట్టి విక్ర యిస్తున్నారు. సొసైటీల్లో అసలు ధరలకే ఎరువులు అమ్ముతుండగా ప్రవేటు డీలర్ల దగ్గర రేటు భారంగా ఉంది.

### - హోల్సేల్ డీలర్ల సిండికేట్

మండలంలోని కొంతమంది హోల్ సెల్ డీలర్లు సిండికేట్ గా మారారు. రవాణా ధర అధికంగా పడుతుందని, ఎగుమతి, దిగుమతి చార్జీలు భారంగా ఉన్నాయని చెబుతూ యూరియానీ బ్లాక్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం యూరియా, డిమాండ్ అధికంగా ఉండటంతో ఎంఆర్పి ధరలకంటే ఎక్కువగా విక్రయిస్తున్నారు. యూరియా ధర 45 కేజీల బస్తా రూ.266.50 పైసలుండగా రూ. 350 పైగానే గ్రామాల్లో, మండలాల్లో ప్రైవేటు డీలర్లు అమ్ముతున్నారు. వారికి కూడా హోల్ సేల్ డీలర్ల నుంచి బస్తా రూ.300 వరకు అందుతుండగా పైన రూ.50 లాభం చూసుకుని విక్రయిస్తున్నారు. ఈ పరిస్థితి కారణం గా గ్రామాల్లో రైతులు అధిక ధరలకు యూరియా. కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. 45కేజీల బస్తా కంపెనీని 266.50 ఉండగా అదనంగా చేర్చి అమ్ముతున్నారు.

### - మండల కేంద్రాలకే పరిమితమైన విక్రయాలు

రవాణా, ఎగుమతి, దిగుమతి చార్జీల పేరు తోఇతర ఎరువులను సైతం ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువ ధరకు రైతులకు విక్రయిస్తున్నారు. వాస్త వానికి సొసైటీల్లో అమ్మినట్టుగానే డీలర్లు గ్రామాలు, మండలాల్లో ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి. అయితే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలద్వారా ఎరువుల విక్రయాలు మండల కేంద్రాలకే పరిమితమవుతున్నాయి. రైతులు పలు గ్రామాల్లో ఉండడంతో స్థానిక అవసరాలకు ప్రైవేటు డీలర్ల నుంచే క్రయవిక్రయాలు అధికం గా జరుగుతున్నాయి. సొసైటీలో ఎరువుల అమ్మ కాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఉండడంతో రైతులకు కూడా కొంత ఇబ్బందికర పరిస్థితి ఉంది. పొలాలకు వెళ్ళే రైతులు ఉదయమే ట్రాక్టర్లు, ఎడ్లబండిపై ఎరువులు కొనుగోలుచేసుకుని వెళుతుంటారు. సొసైటీలోని ఎరువుల షాపులు ఉదయమే తీయక పోవడంతో ప్రైవేటు షాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. కాగా మండలంలో ఎరువుల ధరలపైనా వ్యవసాయశాఖతో పాటు విజిలెన్సు అధికారులు కూడా నిఘా ఉంచాలని రైతాంగం కోరుతుంది.

## ముజాహిద్ పురం కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి కామ్రేడ్ పుల్లూరి ప్రభాకర్, వీరబోయిన నాగయ్య



### - అభినందనలు వ్యక్తం చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి బండి రమేష్
### - మండల కార్యదర్శి కొమ్ము శ్రీను
### - జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దిన్
### - సిపిఎం మండల అధ్యక్షులు కొత్తపల్లి వెంకన్న

నిజం చెబుతాం న్యూస్ సెప్టెంబర్ 9 తిరుమలాయపాలెం,,మండలం ముజాహిద్ పురం కాకరవాయి కార్యదర్శులుగా ఎంచుకున్న సిపిఎం అధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ,ఎర్ర జెండా అక్కడక్కడ గ్రామాలలో కొంత వరకి సిపిఎం కి మద్దతు ఏ పార్టీ సంబంధం లేకుండానే పుట్టిన పార్టీ సిపిఎం, నిరుపేదలకు అండగా ఉండే పార్టీ మనది నిరుపేదలకి అక్కడక్కడ చాలా సమస్యలు ఉన్నాయి గ్రామాలలో అక్కడక్కడ ఉన్న సమస్యలన్నీ వెలుగులోకి తీసుకొచ్చి ఆ సమస్య తీర్చేటట్టు ప్రజలకు అనుకూలంగా పనిచేయాలని గ్రామ కార్యదర్శులకు హెచ్చరించారు,భారత కమ్యూనిస్టు పార్టీ తిరుమలాయపాలెం మండలం 9వ మహాసభ 20- 10 -20 24 ఆదివారం ఉదయం 9 గంటలకు పిండిప్రోల్ గ్రామం నుండి జరుగునున్నది సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న తమ్మినేని వీరభద్రం ఈ సభకు ముఖ్య అతిథిగా వస్తున్నారు,మండల పరిధిలో ముజాహిద్ పురం గ్రామ సిపిఎం నూతన కార్యదర్శిగా ఎన్నికైన పుల్లూరు ప్రభాకర్ ను కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన వీరబోయిన నాగయ్యలను బుధవారం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సిపిఎం మండల శాఖ కార్యదర్శిలు మండల కమిటీ సభల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ షేక్ బషీరుద్దిన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాదులు, సుధాకర్ కొత్తపల్లి వెంకన్న వెగినాటి వెంకట్రావు అభినందించి మండలంలో సిపిఎం విస్తరణ కొరకు చేయాలని తెలియజేశారు

## ప్రతి గడపకు గడపకు బీజేపీ ని తీసుకెళ్లండి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (నిజం చెపు తాం):- పెద్దపల్లి జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా సభ్యత్వ నమోదు మీద సమీక్ష జరిగింది.అనంతరం జెండా చౌరస్తా లో సభ్యత్వ స్థాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం కు ముఖ్య అతిథి గా ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్. ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రంగు శంకర్ నేతలు హాజరై ప్రజలతో సభ్యత్వం నమోదు చేయించారు.... పెద్దపల్లి జిల్లా లో బీజేపీ కి మంచి పరిస్థితులు కనపడుతున్నాయని మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే కాకుండా, భారతదేశ అభివృద్ధి, శాంతి భద్రతలు కాపాడడంలో, దేశ రక్షణ విషయంలో మరియు నరేంద్ర మోడీ పరిపాలన అవినీతి లేని పరిపాలనకై భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై ప్రతి ఒక్కళ్ళు బిజెపి సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషం. ... ప్రజలు అందరిని భాగస్వామ్యం చేయాలనీ పిలుపు ఇచ్చారు... ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడకుంట సుభాష్, బొజ్జ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొజ్జ సంపత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పాడల శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, సభ్యత్వ నమోదు ఇంచార్జి పోసాని సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్, యువ మోర్చా మండల అధ్యక్షులు మామిడి ఉమేష్, యువ మోర్చా మండల కార్యదర్శి రేండ్ల వేణు, పట్టణ కార్యవర్గ సభ్యులు గాదాసి సతీష్, పోగుల రాజు, తూముల జగన్. అందే రాజ్ కుమార్ మామిడి వీరేశం బుంగ మహేష్ జక్కుల ప్రవీణ్ దివిటి శ్రీనివాస్ భాష బోయిన వాసు మాటేటి సుధాకర్. కనుకుంట్ల నరసయ్య తదితరులు సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (నిజం చెపు దాం):- మధ్యాహ్నం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ నూతన భవన పనుల పురోగతి, ఓపెన్ ప్లాట్ల యొక్క ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు లో భాగంగా నిర్వహిస్తున్నటువంటి డిజిటల్ కార్డుల యొక్క డాట ఆన్ లైన్ ఎంట్రీ తదితర వివరాలను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణ త్వరతగతిన పూర్తి చేయాలని డిజిటల్ కార్డుల సర్వే యొక్క ఆన్లైన్ డేటా ఎంట్రీ లో ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ వినయ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణా రాష్ట్రంలో భవిశ్యత్ అంతా బిజెపిదే



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (నిజం చెపు దాం):- మధ్యాహ్నం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ నూతన భవన పనుల పురోగతి, ఓపెన్ ప్లాట్ల యొక్క ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు లో భాగంగా నిర్వహిస్తున్నటువంటి డిజిటల్ కార్డుల యొక్క డాట ఆన్ లైన్ ఎంట్రీ తదితర వివరాలను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణ త్వరతగతిన పూర్తి చేయాలని డిజిటల్ కార్డుల సర్వే యొక్క ఆన్లైన్ డేటా ఎంట్రీ లో ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ వినయ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రెండు లక్షల రుణమాఫీకి ఎలాంటి షరతులు ,నిబంధనలు లేకుండా రైతులకు వర్తింపజేయాలి

### - అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు.



అల్లాదుర్గం అక్టోబర్ 09(నిజం చెపుతాం ) రైతులకు రెండు లక్షల రుణమాఫీకి ఎలాంటి షరతులు ,నిబంధనలు లేకుండా రైతులందరికీ వర్తింపజేయాలని, రేషన్ కార్డు ,కుటుంబ సభ్యులు ఎలాంటి లింకులు పెట్టవద్దని అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నటువంటి రెండు లక్షల లోపు రుణాలున్న రైతు లకే రుణమాఫీ ఇంకా సరిగా కాలేదని, రెండు లక్షల రుణమున్న రైతులకు ఎప్పుడూ మాఫీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. రైతులకు సరిగా రుణమాఫీ లాభం చేకూరలేదని మాఫీ అయిన రుణం కూడా బ్యాంకులు జమ చేసుకున్నాయే తప్ప రైతులకు ఇవ్వలేదని, కుటుంబంలో రుణం ఎంతమంది తీసుకున్న సరే వారందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబంధుకు బదులు రైతుకు భరోసా రైతు సాయం ఎకరానికి పదిహేను వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ దానిని అమలు చేయలేదని తక్షణమే రైతు భరోసా కూడా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు పట్టించుకుంటామని అధికారంలోకి రాకముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి నేడు కౌలు రైతుల ఊసే ఎత్తడం లేదని ఎన్నికల్లో కౌలు రైతులకు ఏ విధంగానైతే సహాయం చేస్తామని చెప్పారో దానిని తక్షణమే అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



టేకులపల్లి అక్టోబర్ 09 ( నిజం చెపుతాం న్యూస్)నవరాత్రి ఉత్సవాలలొ భాగంగా, ఈరోజు సరస్వతి దేవి అలంకరణకై బిజెపి నాయకులు బోడ పూన్య నాయక్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి, దుర్గాదేవి చల్లని చూపు ప్రతి ఇంటిపై ఉండాలని . అందరికి మంచి జరగాలని పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఏన్నో పండుగలకు నిలయమైన మన దేశ సాంస్కృతి లో భాగంగ ప్రతియేట ఇలాంటి ఉత్సవాల్ని ఎంతో ఘనంగ జర్పుకోవాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ బంధుమిత్రులు మరియు శ్రేయొభిలాసులందరికి నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ..

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయ నియామకలు

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్ హర్షం



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 09 (నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీలో భాగంగా డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం నియామక పత్రాలు అందచేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్ వర్షం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు పది వేల మందికి పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. ఆగస్టు 2024 మొదటి వారంలో పరీక్ష నిర్వహించిన వెంటనే కేవలం మూడు నెలల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టింగ్లు ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెల్లిందన్నారు. ప్రస్తుతం ఈ డీఎస్సీలో అభ్యరులు స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుల్లో ఏదో ఒక దానికే ఎంపికయ్యేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టిందని 1:1 నిష్పత్తిలో జాబితా సిద్ధం చేస్తూ ఆ తర్వాత ఎస్జీటీకి ఎంపికైన వారిది విడుదల చేయనున్నట్లు తెలుస్తోందని అన్నారు. మొదటి జాబితాలో ఉన్న వారెవరైనా రెండో దానిలోనూ ఉంటే ఆ పేరును తొలగించి తర్వాత మెరిట్లో ఉన్న వారిని చేరుస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా టీచర్ పోస్టులకు పోటీపడిన వారిలో అధిక శాతం మంది మహిళలే ఉన్నారని.. వివాహం ముందు, తరువాత వారి ఆధార్కార్డుల్లో ఇంటి పేర్లు వంటి ఇతర వివరాల ధ్రువపత్రాల పరిశీలించిన అనంతరం డీఈవోలు అభ్యర్థుల భర్తలను పిలిపించుకుని ధ్రువీకరించుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. ఏదేమైనా తెలంగాణ మెగా డిఎస్సి 2024 నోటిఫికేషన్లో భాగంగా 11,062 పోస్టులను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భర్తీ చేనున్నట్లుగా తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలో ప్రజల పక్షాన నిలబడే నాయకులకు అరెస్టులు తప్పవు

### - కార్పొరేట్ వ్యవస్థతో కుమ్మక్కైన సీఎం రేవంత్ రెడ్డి అక్రమాలు ఆపాలి
### - మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




దేవరకద్ర/ కొత్తకోట అక్టోబర్ 09 (నిజం న్యూస్ కొడంగల్ నియోజకవర్గం లో ఫార్మ ఇండస్ట్రీ ఏర్పాటుకు భూ సేకరణను వ్యతిరేకిస్తూన బిఆర్ఎస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , రావుల చంద్రశేఖర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రను కొత్తకోట పోలీసులు భగ్నం చేస్తూ బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ వ్యవస్థతో కుమ్మక్కై రైతులను నిలువున ముంచుతున్న సీఎం రేవంత్ రెడ్డి చర్యలను తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులకు అరెస్టులు ఏమి కొత్త కావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన వారిలో మాది జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడు , ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి , విశ్వేశ్వర్ , అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ , 11వ వార్డు ఇన్చార్జ్ నరమన్ అయ్యన్న , జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ , అద్వానీ శీను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (నిజం చెపు తాం):-పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఆడపడుచులు ఎంతో సంబరంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ( ఎల్లమ్మ గుండమ్మ చెరువు) వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ శ్రీమతి డాక్టర్ దాసరి మమతా రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని అన్ని వాడలల్లో ఆడపడుచులు ఎంతో సంబరంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని అనంతరం మినీ ట్యాంక్ బండ్ పై గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ట్యాంక్ బండ్ వద్దకు వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని అన్నారు పెద్దపల్లి పట్టణ ప్రజలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్యాక పరమేశ్వరి ఆలయంలో ప్రజా ప్రతినిధుల సతీమణులు ప్రత్యేక పూజలు



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 09 (నిజం న్యూస్): దసరా దేవి నవరాత్రులు పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో కొనసాగుతున్న పూజా కార్యక్రమాలకు మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సతీమణి లక్ష్మి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి కుంకుమార్చనలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో పాటు ప్రజా ప్రతినిధుల సతీమణులు లక్ష్మీ వాసంతిలు బతుకమ్మ పూజా కార్యక్రమం అనంతరం బొడ్డెమ్మలతో సంబరాలు జరుపుకున్నారు. పూజలో పాల్గొన్న మహిళ భక్తులందరూ అమ్మవారికి ముక్కుల సమర్పించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి దేవి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని , కౌన్సిలర్ చింతలపల్లి సంధ్య మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ అంధచేస్తాం



జూబ్లీహిల్స్ అక్టోబర్ 09 నిజం చెపుతా%శీ% ప్రతినిధి జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ తెలంగాణ గాంధీ భవన్ లో రహ్మత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి రవాణా మరియు బి సి సంక్షేమ శాఖా మంత్రి సిటీ ఇంచార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి రహ్మత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే గృహాలు కేటాయించాలని కోరడం జరిగింది ఈ విషయాన్నీ వెంటనే స్పంధించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన మంత్రివర్యులు సంబంధిత లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది

# హాఫీజ్ పెట్ లో దొంగల హల్ చల్ ఇంటి ముందు ఉన్న వాహనాలే టార్గెట్



షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 9 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ లో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు ఇంటి ముందు ఉంచిన వాహనాలే టార్గెట్ గా చేసుకొని రాత్రి అవ్వగానే పెట్రోల్ దొంగతనాలు డీజిల్ దొంగతనాలు గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయని బస్తీ వాసులు అన్నారు ఇప్పుడు దొంగలు ఇంకో అడుగు ముందుకేసి నిన్నరాత్రి మహమ్మద్ సద్దాం అనే వ్యక్తి అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటో బ్యాటరీని దొంగలించారు అంతకు ముందు రోజు కూడా మహమ్మద్ వసీం హుస్సేన్ టాటా ట్రాలీ ఆటో బ్యాటరీని దొంగలించారు వీరిద్దరూ చిన్నపాటి వ్యాపారం చేసుకుని జీవన ఉపాధి సాగిస్తున్నామని అలాంటప్పుడు దొంగలు వీళ్ళ బ్యాటరీలు దొంగలించడం వల్ల వీరు వ్యాపారం చేసుకోలేక వ్యాపారంలో నష్టపోతున్నామని వాపోయారు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు రాత్రిపూట ఎందుకు రావడం లేదనేసి బస్తీ వాళ్లు అడుగుతున్నారు ప్రతిరోజు రాత్రి పోలీస్ వాహనాలు పెట్రోలింగ్ కి వచ్చి ఉంటే తమ బండ్ల బ్యాటరీలు దొంగతనం కాకుండా ఉండేవని అన్నారు ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దొంగలను తొందరగా పట్టుకోవాల్సిందిగా మరియు వాళ్ళ బ్యాటరీలు దొంగల నుంచి రికవరీ చేసి ఇప్పించాలని ఇద్దరు బాధితులు కోరుచున్నారు,రాత్రి అయ్యిందంటే చాలు ఇంటి ముందు రా తమ బండ్లు పెట్టుకోవాలన్నా భయమేస్తుందని అన్నారు ముఖ్యంగా టూ వీలర్స్ వెహికల్స్ వాళ్ళు సిగ్గీ,జొమాటో, రాపిడో లో నడుపుకుంటూ జీవన ఉపాధి పొందుతున్నారు ఇలాంటి వాళ్ళ బండ్ల నుంచి పెట్రోలు దొంగలించడం బ్యాటరీలు దొంగలించడం చాలా బాధాకరమని బస్తీ వాళ్ళు అంటున్నారు కావున ఉన్నతాధికారులు స్పందించి సిసి కెమెరాలు అమర్చాలని బస్తీ ప్రజలు వేడుకుంటున్నారు

# దుర్గామాత సేవలో కేఎల్ఆర్



మహేశ్వరం, అక్టోబర్ 9 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: కందుకూరు మండల కేంద్రంలో జరిగిన దుర్గామాత ఉత్సవాల్లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు. చదువుల తల్లి ఆశీస్సులు భవిష్యత్ తరాలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులు పొందాలని ఆయన సూచించారు. నియోజకవర్గం ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సరసమైన ధరలకే ని నిత్యవసర సరుకులు



## - మహేశ్వరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మున్ననూరు ఓంకార్ గుప్తా.



మహేశ్వరం, అక్టోబర్ 9 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:పద్మావతి కిరాణా అండ్ జనరల్ స్టోర్ లో హోల్ సేల్ రేట్లలో సరసమైన ధరలకే నిత్యవసర సరుకులను అమ్మడం జరుగుతుందని మహేశ్వరం మండలం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మున్ననూరు ఓంకార్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసర, దీపావళి పండుగలను పురస్కరించుకొని ప్రజలకు సరసమైన ధరలకే అన్ని రకాల నిత్యవసర సరుకులను అమ్మడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు పద్మావతి కిరాణా అండ్ జనరల్ స్టోర్ మన్సాన్ పల్లి ఎక్స్ రోడ్డులో గల షాపులో నిత్యవసర సరుకులను కొనుక్కోవాలని ఆయన కోరారు. మహేశ్వరం మండల ప్రజలకు ఆర్యవైశ్య సంఘం తరఫున దసరా దీపావళి శుభాకాంక్షలను ఆయన తెలిపారు.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్‌లో .... ఘనంగా పూల పండుగానీ నిర్వహించంచన గడ్డి పద్మావతి



జూబ్లీహిల్స్ అక్టోబర్ 09 నిజం చెపుతా%శీ% ప్రతినిధి మంగళవారం ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ మహిళల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గడ్డి పద్మావతి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను పాడి ఆడారు ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజ లు చేశారు బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు ఆడపడుచులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు చిన్నారు లు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సమిష్టి చ్కెతన్యానికి ప్రతీక నవ చ్కెతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి బతుకమ్మ పుష్పాలతో ద్కెవాన్ని ఆరాధించడం పరిపాటి అయితే ఆ పూల అమరికనే ద్కెవస్వరూపంగా భావించి పూజించడమే బతుకమ్మ విశిష్టత సమస్త ప్రకృతికి సూచికగా పూల దొంతరలను పేర్చి నవరాత్రుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మను ఆట పాటలతో ఆరాధిస్తారు గడ్డి పద్మావతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్‌లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించము ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలన్నారు బొడ్డెమ్మ ఆరంభం నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే ముందుగా ఆ డుకుంటామన్నారు. బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీ మాతను గుమ్మడి పూలతో తయారుచేసి అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, సూర్యదేవర లత మేక సుభాషిణి ప్రమీల సరస్వతి ఆశాబిందు సురేఖ లలిత శశికళ మల్యావతి ర%ఖు%్సీ అజ్మీరా ప్రేమలత మహిళా కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారుతెలుగుదేశం పార్టీ నాయకులు అజ్మీరా రాజునాయక్ శ్రీనివాసా నాయుడు మ్యాడం రామేశ్వర్ రావు పోలంపల్లి అశోక్ పైడి గోపాల్ రెడ్డి కసిరెడ్డి శేఖర్‌రెడ్డి వేజెండ్ల కిశోర్ శ్రీశ్కెలం మహానంది నాయుడు రామకోటేశ్వర్ రావు రత్నాకర్ రావు పాల్గొన్నారు తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో రూ. 1 కోటి 95. 25 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి ప్రారంభించారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం మొదటగా పాపి రెడ్డి నగర్ నుండి జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ వరకు రూ. 63 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే లింకు రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం. రెండవ నిర్మాణ పనులకు గుల్మోహర్ పార్క్ నుండి నల్లగండ్ల ఫ్లై ఓవర్ వెళ్లే మార్గంలో రిజెంట్ పార్క్ ప్రక్కన రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మరియు రూ. 17.25 లక్షల అంచనా వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం. మూడవ నిర్మాణ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ -1 లో రూ. 50లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం. నాలుగోవ పనులకు సెంట్రల్ పార్క్ ఫేస్ -2 లో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ సంభంధిత అధికారులు, పోలీస్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాంచందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్ 1 ప్రెసిడెంట్ రామ కృష్ణ, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, అరుణ రెడ్డి, బసవయ్య, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రమేష్, రమణ, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగారెడ్డి, బబ్లు, గణేష్, సైదులు, మహేందర్, కుటుంబ రావు, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, శశాంక్, సుధారాణి, లక్ష్మి, గౌసియా, కళ్యాణి, ఆయా కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జెడబ్ల్యూ హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ పై అవగాహన సదస్సు




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 9 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో హైదరాబాద్ చైర్మన్ మహమ్మద్ బషీరుద్దీన్ ప్లాస్టిక్ నివారణ అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎన్నో అనర్ధాలు అనారోగ్యాలు ప్రాణాపాయమని తెలిసినా ఈరోజు అంతా ప్లాస్టిక్ మహిమ అయిపోయింది ఇందులో నుంచి ముందుగా పిల్లలను రక్షించే మార్గాలను ఎంచుకోవాలని మనం నిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ కవర్ల వల్ల టీ గ్లాసుల వల్ల అన్నం తినే ప్లాస్టిక్ ప్లేట్ల వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి ఇందులో ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్ల తయారీలో వాడే ముడి సరుకు రంగులలో కొన్ని రకాల క్యాన్సర్ కారకాలు ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు కవర్ల వల్ల పర్యావరణానికి ముప్పు తేలడమే కాక వీటిలో ఆహార పదార్థాలు ఉంచడం వల్ల అవి కచ్చితంగా కలుషితమవుతాయి కవర్లలో ఉంచి ఫ్రిజ్లో నిలువ చేసిన పండ్లు కూరగాయలు మంచిగా నీళ్లతో కడిగిన తర్వాత కూడా ప్లాస్టిక్ కాలుష్యం విడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు ఈ రోజుల్లో పిల్లలకు పాలు పట్టించే బాటిల్స్ కూడా ప్లాస్టిక్ వే ఉపయోగిస్తున్నారు పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు అందుచేత స్టీల్ బాటిల్ లో పిల్లలకు పాలు పట్టాలని అన్నారు ఈ రోజుల్లో ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ బకెట్లు మగ్గులు త్రాగే నీళ్లను కూడా ప్లాస్టిక్ బాటిల్స్ లో నిల్వ ఉంచుతున్నారు ఇలా చేయకుండా స్టీల్ ఇత్తడి లేదా రాగి వస్తువులను ఉపయోగించాలని అన్నారు ఇవి ఆరోగ్యకరమని అన్నారు చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మలు సైతం ప్లాస్టిక్ తో తయారు చేసిన వే దానివల్ల పిల్లలలో నాడీ వ్యవస్థ మానసిక ఎదుగుదల లోపాలు ఎదుర్తాయని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి మట్టి బొమ్మలు చెక్క బొమ్మలతో లేదా బట్టలతో తయారైన బొమ్మలతో ఆడించాలని అన్నారు అలాగే షేక్ ఖాజా పాషా మాట్లాడుతూ స్కూలుకు వెళ్లే పిల్లలు ప్లాస్టిక్ లంచ్ బాక్స్ వాటర్ బాటిల్స్ తో అనేక అనర్థాలు ఎదురవుతాయని వీటిలోని ఆహారం విషతుల్యమై పిల్లలకు అనారోగ్యం పాలు చేస్తాయని ఇంత జాగ్రత్త పడి ఈ ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించిన పిల్లల ఔషధాలు నిషేధిత ప్లాస్టిక్ బాటిల్స్ లోనే అమ్మడం గమనార్హమన్నారు వీటి వాడకం వల్ల రోగాలు నయం అవడం ఏమో కానీ ఇతర జబ్బులు తప్పవని అన్నారు ఇప్పటికి కొన్ని షాపులలో ఇంకా ప్లాస్టిక్ కవర్స్ యదేచ్చగా అమ్ముతున్నారని అన్నారు మన దేశాన్ని ఈ ప్లాస్టిక్ భూతం నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిని అన్నారు ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి ట్రెజరర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్,బి. గోపాల్ నాయక్, సయ్యద్ నవాజ్ అలీ,ఎం. సుభాష్, అబ్దుల్ ఆహాద్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

ా

మహేశ్వరం అక్టోబర్ 9 నిజం,న్యూస్ ప్రతినిధి:సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగ వంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బసవ పాపయ్య గౌడ్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నీ తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ తో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాపయ్య గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలనీ సమాజంలోని అన్ని సామజిక వర్గాలను బీజేపీలోనికి తీసుకొని రావాలని, 18 సం. లు నిండిన యువతీ యువకులకు కూడా సభ్యత్వం ఇవ్వాలని ఆయన సూచించారు.మహిళలను కూడా అధిక సంఖ్యలో పార్టీలోకి తీసుకోవాలని అన్నారు. అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ హేమలత రాజు గౌడ్ ను పాపయ్య గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, తుక్కుగూడ మునిసిపల్ కౌన్సిలర్ రాజమోని రాజు, కటికల ఆంజనేయులు, తలారీ శ్రీనివాస్,బీజేపీ యువ మోర్చా నాయకులు మాధవ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణా గౌడ్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు రాకేష్ గౌడ్,, దళిత మోర్చా మున్సిపాలిటీ అధ్యక్షులు నార్లకంటి బాలరాజ్, ఎడ్ల శ్రీశైలం, నార్లకంటి శ్రీకాంత్, మల్లెపు నర్సింగ్ రావు, తలారి దయానంద్, చిలుక కృష్ణా, విజయ్,శాపురం ప్రశాంత్, యాదయ్య, కె.ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# సరస్వతి అలంకరణ రూపంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు



మహేశ్వరం, అక్టోబర్ 9 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం ,సహస్ర నామార్చన శ్రీ సరస్వతి దేవి హోమం ,మంత్రపుష్పమ్,తీర్థప్రసాదవితరణ శ్రీ సరస్వతి దేవి సహస్రనామ కుంకుమార్చన, మంగళహారతి మంత్రపుష్పమ్,తీర్థప్రసాదవితరణ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో అన్నదాతలు సంగేమ్ శేఖర్ -అనిత కుటుంబ సభ్యుల తో కలిసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్ ,మాజీ చెర్మన్స్ పోతర్ల సుదర్శన్ యాదవ్ , ఆలయ ఈఓ మురళి కృష్ణ, అర్చకులు రాజు ,జగదీష్ లు పాల్గొన్నారు.

# మంత్రి తండ్రి పురుషోత్తంకి ఘన నివాళి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 ( నిజం చెపుతాం ) : - తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తండ్రి ఇటీవలి కాలంలో పరమపదించిన సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశం విచ్చేసిన వెంటనే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన కొందుర్గు పోలీసులు




నిజం న్యూస్ షాద్ నగర్ ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గం లోని కొడంగల్ లో రాష్ట్ర ప్రభుత్వం పోలేపల్లి, లగచర్ల, హకీంపేట్ లలో ఫార్మా కంపెనీలను పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల అక్కడి రైతులు, పాదయాత్ర ధర్నాలు చేయడానికి పూనుకోవడంతో, టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతు తెలిపింది. అందులో భాగంగా కొందుర్గు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులను కొడంగల్ ధర్నా కు వెళ్ల కుండ ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఫార్మాసిటీ వల్ల రైతులకు నష్టం జరుగుతుందని రైతులకు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ అండగా వుండి ధర్నాకు వెళ్తుంటే ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని దీనిని ఖండిస్తున్నాము అన్నారు.. ధర్నాకు వెళుతున్న వారిని అరెస్టు చేయడం జరిగింది.వారిలో శ్రీధర్ రెడ్డి,రాజేష్ పటేల్, రామ కృష్ణ, రవీందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, నర్సింలు గౌడ్, లక్ష్మణ్ నాయక్ విజయేందర్ రెడ్డి ,గణేష్, రవి, యాదయ్య, తిరుమల్ రెడ్డిలు ఉన్నారు..

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరు

## - మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ.




మహేశ్వరం, అక్టోబర్ 9 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఉద్యమాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కొత్తవి కావనీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ ఆలీ అన్నారు. బుధవారం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పట్నం నరేందర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు సంగీభావం తెలపడానికి వెళ్లే ప్రయత్నం చేసినా మహేశ్వరం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయించడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆయన తెలిపారు.ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను అనచివేయలేరు ఖబడ్దార్ అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను ప్రారంభించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను 'ఈ రోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మరియు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్, నీలిమ, విద్య యాదవ్, నితిన్ యాదవ్, రాజేంద్ర, గోపాల కృష్ణ , మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

### - గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 87 లక్షల 90 తొంబై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 87 లక్షల 90 తొంబై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఈ రోజు గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా రాయదుర్గం లో గల దర్గా నుండి పంచవటి కాలనీ నాలపై లో రూ.39.00 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం,గౌలిదొడ్డి,కేశవ నగర్ కాలనీ లో రూ.49.55 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో రూ.49.60 లక్షలతో లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు,అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తండ్రి బాటలో.. తనయుడు

### - ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న పెద్దొళ్ల దయాకర్
### - దసరా పండుగ కానుకగా పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

చేవెళ్ల, అక్టోబర్ 09 (నిజం న్యూస్) :తండ్రిని ఆదర్శంగా తీసుకుని తండ్రి బాటలోనే పెద్దొళ్ల పర్మయ్య కుమారుడు పెద్దొళ్ల దయాకర్ ప్రజా సేవే పరమావధిగా భావించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన యువ నాయకుడు పెద్దొళ్ల దయాకర్ నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసేవే పరమావధిగా కృషి చేస్తున్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి పలు సేవా కార్యక్రమాలను వరుసగా నిర్వహిస్తున్నారు. రామన్న గూడ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండుగ కానుకగా బుధవారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పెద్దొళ్ల దయాకర్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతినిత్యం శ్రామిస్తూ గ్రామాలలో చెత్త, చెదారని శుభ్రపరిచి గ్రామ పారిశుధ్యం కోసం నిరంతరం కృషిచేస్తున్న కార్మికులకు తమ వంతు సాయంగా నూతన దుస్తులను పంపిణీ చేశామన్నారు. రాజకీయాలలో విలువలే ఆస్తిగా బతికిన ప్రజా నాయకుడు తన తండ్రే తనకు స్ఫూర్తి అన్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తుప్పరి నరేందర్ రెడ్డి, సాలె అంజయ్య, పోతిరెడ్డి నాగయ్య, దుంస జంగయ్య, చాకలి బాబు, పెద్దొళ్ల శ్రీధర్, గోపాల్, సంపత్, మహేందర్, దినేష్, మల్లేష్ బంటు, మల్లేష్, పంచాయతీ కార్మికులు నర్సిములు, రఫీ, మహేందర్ మరియు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలి



### - బతుకమ్మ, దసరా సందర్భంగా ఉచితంగా అంజేసినట్లు వెల్లడి సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న రవీందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 ( నిజం చెపుతాం ) :- రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నరు రవీందర్ యాదవ్ సమాజం బాగుండాలని శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు తెలంగాణ అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరాను సంతోషం జరుపుకోవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానికంగా ఉన్న పలువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను అందజేశారు. హైదరాబాద్ ప్రజలు సంతోషంగా ఉంటున్నారంటే దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని కొనియాడారు. కార్మికులకు గత ప్రభుత్వ పాలనలో కేసీఆర్ అండగా నిలిచారన్నారు. వారికి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించి ఉన్నతంగా ఉంచే ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులే కాదు సకల జనులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గెలువక ముందు ఓ మాట.. గెలిచాక మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ పేరుతో ఎంతో మంది పేదల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ ను ప్రపంచ నగరంగా మారిస్తే .. నేడు కాంగ్రెస్ పార్టీ విధ్వంసం చేస్తూ అరాచకపాలనను కొనసాగిస్తుందన్నారు. ప్రతి ఏటా భారాస ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేసిందన్నారు. మహిళలకు ప్రభుత్వం తరుపున చిన్న కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు. పేద వర్గాల జీవితాల్లో పండుగ నాడు వెలుగులు నింపేలా కేసీఆర్ పాలన ఉండేదని గుర్తు చేసుకున్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

### - కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్.

మహేశ్వరం, అక్టోబర్ 9 నిజం, చెబుతా న్యూస్ ప్రతినిధి:నేడు జరిగే సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్ అన్నారు. బుధవారం సూరాన్ చెరువు వద్ద జరుగుతున్న బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలలో పాల్గొని మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. బతుకమ్మ ఘాటు వద్ద వీధిలైట్లు మంచినీరు శానిటేషన్ సిబ్బందిని నియమించనున్నట్లు ఆయన తెలిపారు. మంచి వాతావరణంలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా జరిగే విధంగా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. మహిళలందరికీ ఆయన సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాజన్న ఆలయంలో కాలరాత్రి అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



వేములవాడ,అక్టోబర్ 9,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు కాలరాత్రి అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుష్షష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హెూమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. మూల నక్షత్రం సందర్భంగా పుస్తక రూపిని మహా సరస్వతి పూజ, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలాగే, బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## పేదరికం లేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా

### - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
### - ప్రపంచ యూత్ ఐకాన్ చేగువేరా ఆశయాల కోసం ఉద్యమిద్దాం డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్



నిజం చెపుతాం న్యూస్ అక్టోబర్ 9 తిరుమలాయపాలెం,,పేదరికం లేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా అని ఆయన ఆశయాలను ముందు తీసుకెళ్లేందుకు యువతను బిగించాలి అని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం గజ్జల వెంకటయ్య భవనంలో చేగువేరా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దిండు మంగపతి అధ్యక్షుడు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కేవలం 39 సంవత్సరాల వయసులో ఈ ప్రపంచంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, దానికి కారణమైన పెట్టుబదారి సమాజం సామ్రాజ్యవాదం నశించాలని పోరాటం చేసి అమరుడైన గొప్ప విప్లవ కాలు చేగువేరా అని ఆయన అన్నారు. ప్రపంచ యూత్ ఐకాన్ గా చేగువేరా ఉన్నారని, ఈ ప్రపంచంలో ఎవరికి ఇల్లంతా పేరు ప్రఖ్యాతలు చేగువేరాకు రావడానికి కారణం ఆయన త్యాగమనని ఆయన అన్నారు. అట్లాంటి వీరుడి చరిత్రను నేటి యువత చదువుకొని ప్రజా ఉద్యమాలలో ముందుండాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దాసరి మహేందర్ మాట్లాడుతూ చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలని, నిరుద్యోగం పేదరికం ఆకలి చావుల పైన పోరాటాలు చేయాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శీను, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు బింగి రమేష్ వేగినాటి వెంకట్రావు, డివైఎఫ్ఐ నాయకులు కోట ఉపేందర్ రెడ్డి, నిరసన వెంకటేష్, స్వామి, వెంకన్న, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ 2004-05 బ్యాచ్ మృతి చెందిన చిన్ననాటి మిత్రుని కుటుంబానికి 35000/- రూపాయలు డిపాజిట్



### - అందజేసిన జనసేన ఫౌండేషన్, వేములవాడ

వేములవాడ,అక్టోబర్ 9,(నిజం చెపుతాం)చిన్ననాటి మిత్రుడు అయినటువంటి గుగ్గిళ్ళ శ్రీనివాస్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది. వేములవాడ 2004 - 2005 బ్యాచ్ కు సంబంధించి మిత్రులు జనసేవ ఫౌండేషన్ ద్వారా గుగ్గిళ్ళ శ్రీనివాస్ కి 8 సంవత్సరాల కూతురు ఉన్న విషం తెలుసుకొని ఆమె పేరుపైన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా 35000/- రూపాయలు డిపాజిట్ చేయడం జరిగినది ఇట్టి పోస్ట్ ఆఫీస్ పాసుబుక్ ను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బడుగు అరుణ్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీకాంత్, కోశాధికారి సామ ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మల్లమారి కర్ణాకర్, కార్యదర్శి పెద్దవేని హైదర్ యాదవ్ పాల్గొనడం జరిగింది. మిత్రులు జనసేవ ఫౌండేషన్ ద్వారా గుగ్గిళ్ళ శ్రీనివాస్ గారికి 8 సంవత్సరాల కూతురు ఉన్న విషం తెలుసుకొని ఆమె పేరుపైన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా 35000/- రూపాయలు డిపాజిట్ చేయడం జరిగినది ఇట్టి పోస్ట్ ఆఫీస్ పాసుబుక్ ను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బడుగు అరుణ్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీకాంత్, కోశాధికారి సామ ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మల్లమారి కర్ణాకర్, కార్యదర్శి పెద్దవేని హైదర్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బస్సును పునరుద్దరించాలని మంత్రికి వినతి



మాడ్గుల 09 అక్టోబర్ (నిజం చెపుతాం) : మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్ కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి శ్రీశైలం దేవస్థానం వరకు హైదరాబాద్ నుండి ఆర్టీసీ బస్సును నడిపి కరోనా దృష్ట్యా అనివార్య కారణాలతో అట్టి బస్సును రద్దు చేశారు.ఇట్టి బస్సు హైదరాబాద్ నుండి ఇబ్రహీంపట్నం,మాల్,మాడ్గుల,ఇర్విన్,చారకొండ,డిండి మీదుగా శ్రీశైలం వరకు ఎక్స్ ప్రెస్ బస్సు ను పునః రుద్దరించాలని కోరారు.ప్రజలు, విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా బస్సును తిరిగి నడిపించాలని కోరగా మంత్రివర్యులు సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు మహేష్ గౌడ్, గజ్జె శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, ఎన్ఎస్ యు ఐ నాయకులు మారెపల్లి శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి ద్రోహం చేశారు

కొళ్ళ శివ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శికాంగ్రెస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి సర్కారుపై నిరసన ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులువనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయుట గురించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొళ్ళ శివ మాదిగ మాట్లాడుతూ..పై విషయమై తమతో మనవి చేయునది ఏమనగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నాం. మొన్న ఆగష్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా ముప్ఫై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించింది. అయితే ఈ తీర్పు వచ్చిన అర్ధ గంటలోనే అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూన్నాం,దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది, ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచిపోయి డీఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారు. ఎంతో కాలం ఎస్సీ వర్గీకరణ కోసం వేచి చూసి ,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువస్తారని నమ్మకంతో ఈ డీఎస్సీ ఉద్యోగాల మీద ఎంతో ఆశ పెట్టుకొని ఎదురుచూసిన మాదిగ నిరుద్యోగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా మోసం చేయడం జరిగింది.